ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -232 | పేజీలు - 12 | వెల - 03/- | మంగళవారం 2 డిసెంబర్ 2025

# ప్రజా సంక్షేమంలో ఏపీనే నంబర్ వన్...

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు

**సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం**

**పెన్షన్ల పంపిణీ ఎపిలోనే ఎక్కువ**

**అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం**

**గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి**

**మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం**



ఏలూరు,**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** : సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పింఛన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో **మిగతాది** **2లో...**



# విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

న్యూఢిల్లీ,**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు.**మిగతాది** **2లో...**

# తిరుమల పరకామణి కేసు

## నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక




తిరుపతి**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** : టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ **మిగతాది** **2లో...**

# ‘సంచార్ సాథీ’ యాప్

## కొత్త స్మార్ట్‌ఫోన్లలో తప్పనిసరి


**ఈ యాప్‌ను వినియోగదారులు డిలీట్ చేయడం సాధ్యం కాదు**

**సైబర్ నేరాలు, ఫోన్ల దొంగతనాలను అరికట్టడమే లక్ష్యం**

**డిసెంబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి**

**యాపిల్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం**

**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో ‘సంచార్ సాథీ’ అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను **మిగతా** **2లో...**




# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

**హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు**

**రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం**



# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర

**కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు**

**విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?**

**ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా**


**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



2లో.

# డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

**సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ**




# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

**: ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్**

**శీతాకాల సమావేశాల తొలిరోజే విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు**

**గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ**

**బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ**



# చిన్నిచిన్న సమస్యలు పార్టీలో సహజమే

**టిడిపి యూనివర్సిటీ లాంటిది**

**మై టిడిపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి**

**పార్టీ 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో లోకేశ్**






# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

**హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ**



హైదరాబాద్,**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల **మిగతాది** **2లో...**

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం




## ముంబైలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేశ్

**ఏపీని దేశంలోనే ఉత్తమ సినిమా షూటింగ్ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని వెల్లడి**

**ప్రపంచస్థాయిలో తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోందని వ్యాఖ్య**

**రాష్ట్ర సినిమాటోగ్రఫీలో ఒక నూతన శకం ప్రారంభమైందని స్పష్టం**

**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో, రాష్ట్ర సినిమాటోగ్రఫీ రంగంలో ఒక నూతన శకం ప్రారంభమైందని ఆయన అన్నారు.

# అరటి రైతుల పరిస్థితి దారుణం

**సోషల్ మీడియా వేదికగా జగన్ విమర్శలు**



అమరావతి**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతుల దుస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో అరటి రైతుల పరిస్థితిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్**మిగతా****2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

## : ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్

**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)**
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. 'రైతు వ్యతిరేక నల్ల చట్టాలు', జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న 'ఎస్ఐఆర్' ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం' వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?" అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. "అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే" అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ప్రజా సంక్షేమంలో ఏపీనే నంబర్ వన్...

(మొదటి పేజీ తరువాయి)
ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వందమందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.
గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్విని సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆదాయం పెరిగే విధంగా అధికారులు ఆలోచించాలని సూచించారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిఎంకు పలువురు స్వాగతం పలికారు.

# చిన్నిచిన్న సమస్యలు పార్టీలో సహజమే

అమరావతి,**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)**
):పార్టీ నేతలు అలక వీడాలని, సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకురావాలని టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆ పార్టీ నేతలతో అన్నారు. టిడిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ పాల్గని ప్రసంగించారు. టిడిపి యూనివర్సిటీ లాంటిదన్నారు. మై టిడిపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తామన్నారు. పార్టీ కుటుంబం వంటిదని, చిన్న, చిన్న సమస్యలు సహజమన్నారు.క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కుటుంబ సాధికార సారథులతో కలిసి కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని చెప్పారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేసి స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని దిశానిర్దేశం చేశారు.గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉపముఖ్యమంత్రులుగా పనిచేయాలనేది పార్టీ సిద్ధాంతం, విధానమని చెప్పారు. వైసిపి ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశామని తెలిపారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలని, స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని చెప్పారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. పనిచేసే వారిని ప్రోత్సాహిస్తా మన్నారు. అందరం ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేస్తేనే విజయాలు సాధిస్తామన్నారు. కష్టం లేనిదే ఫలితం లేదని, అందరూ కష్టపడాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, మాజీమంత్రులు ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, విధులు, బాధ్యతలపై మార్గదర్శనం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను లోకేష్‌కు నివేదించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించినన పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

(మొదటి పేజీ తరువాయి)
నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బు÷-లలెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్షన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్,**డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమీషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. ఇలా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ఎ÷-లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు.అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్‌స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం అని తెలిపారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ.10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు. రామగుండం కొత్త థర్మల్ ప్రాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు. 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమీషన్ల కోసమే కొత్త విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ.. రూ.4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు. ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను తెలంగాణ ప్రభుత్వం నడుపుతుందా..? లేదా ఏపీ ప్రభుత్వం నడుపుతుందా? అని ఎద్దేవా చేశారు.

# 'సంచార్ సాథీ' యాప్

తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు 'రాయిటర్స్' వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది.సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ (%×వీజు×%) నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో 'సంచార్ సాథీ' పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారులను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది.కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు.అయితే, ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్-పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ద

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు.ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు.ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

**సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ,డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టయింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

# విపక్షాల ఆందోళన..

(మొదటి పేజీ తరువాయి)
లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

# తిరుమల పరకామణికేసు

(మొదటి పేజీ తరువాయి)
అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనమనే చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.
----------

# అరటి రైతులపరిస్థితి దారుణం

(మొదటి పేజీ తరువాయి)
ఎక్స్‌లో కీలక ట్వీట్ చేశారు. 'హలో ఇండియా.. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ఏ స్థితిలో ఉందో చూడండి' అంటూ తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకే అమ్మబడుతున్నాయి. మాచీస్ బాక్స్, బిస్కెట్ ప్యాకెట్ కంటే తక్కువ ధరకు అరటి రైతులు తమ పంట అమ్మాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు ఖర్చు పెట్టి, నెలల తరబడి శ్రమించిన రైతులు ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం దిగ్భ్రాం÷-రతికరం అని అన్నారు. అరటితో పాటు ఉల్లి, టమాటా వంటి పంటలకు కూడా గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. అలాగే ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహాయం అందించడంలేదని ఆరోపించారు. ఉచిత పంట బీమా లేదు.. విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీలు లేవు.. పంట సహాయం మాటలకే పరిమితం అంటూ విమర్శలు గుప్పించారు.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టన్నుకు అరటి ధరను సగటున రూ.25,000 వరకు నిలబెట్టామని, అవసరమైతే రైతుల పంటను ఢిల్లీ వరకూ పంపేందుకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశామని.. అలాగే కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి రైతులను రక్షించాం అని గుర్తుచేశారు. యువత, రైతుల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని విమర్శిస్తూ.. 'ఒక కిలో అరటి ధర 50 పైసలు అయితే.. ఆ రైతు చేతుల విలువ ఎంత?' అంటూ ప్రశ్నించారు వైఎస్ జగన్..

ప్రజా రిపబ్లిక్
మంగళవారం 2 డిసెంబర్ 2025

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్






**పాణ్యం, ప్రతినిధి,డిశంబర్,1(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** స్థానికశాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వద్దుగండ్ల గ్రామం నందు స్పెషల్ క్యాంప్ ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్పెషల్ క్యాంపులో భాగంగా మొదటి రోజు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పరిసరాల శుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వీధులను పరిశుభ్రంగా ఉంచారు. స్పెషల్ క్యాంప్ ప్రారంభోత్సవ సభలో సర్పంచ్ మాధవి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యం అని తద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, ఇంచార్జ్ శ్రీహరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుక్కల, ఆవుల నుండి ప్రజలకు రక్షణ కల్పించండి.



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణం లొ అన్ని వీధులలో మరియు రహదారులపై కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అలాగే ఆశ్రమం లేని ఆవుల అడ్డంకి ఎక్కువ. వీటి కారణంగా పట్టణం ప్రజలంతా అనేక రకాల కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. కనుక ఎమ్మిగనూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వాటిని సరైన చోటుకు తరలించి, నగర ప్రజలను కష్టనష్టాల నుండి విముక్తి కలిగించాలని ఎమ్మిగనూరు పట్టణం మున్సిపల్ కమిషనర్ గారికి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న గారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ డా.బారికి చంద్రశేఖర్ ఏసేబు, అనీఫ్, జయన్న పాల్గొని విజయవంతం చేశారు ప్రజలకు రక్షణ కల్పించండి.అన్నారు.

## స్కూల్లో సమస్యలు లేకుండా చూడండి

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ను సందర్శించి, పాఠశాల పరిస్థితులపై అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అధ్యాపకులు తెలియజేసినటి విద్యుత్ సరఫరా సమస్యలు తాగునీటి సమస్యాభవనాలు – ప్రాథమిక వసతుల అవసరాలువంటి అంశాలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పూర్తిగా పరిశీలించి, వెంటనే సంబంధిత అధికారులు, శాఖలకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని సూచించారు.విద్యార్థుల చదువు, భద్రత మరియు శ్రేయస్సుపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అవసరమైన అన్ని వసతులు త్వరలో అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# విచారణ జరిపి న్యాయం చేస్తాం

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 102 ఫిర్యాదులు - వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)** కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 102 ఫిర్యాదులు స్వీకరించారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రత్యక్షంగా విని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదుల పరిష్కారంపై ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

**ఎస్పీ వేదికకు వచ్చిన కొన్ని ప్రధాన ఫిర్యాదులు ఇవి**

**ఉపాధి పేరుతో భారీ మోసం**

ఆరికెర జడ్పీ హైస్కూల్, ఆరెకల్లు గురుకుల పాఠశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మొత్తం రూ.2.75 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆలూరుకు చెందిన అంజలి ఫిర్యాదు చేశారు.

**భూమి అనధికార ఎంట్రీ**

తన 2 ఎకరాల 80 సెంట్ల భూమిని సంతకాలు లేకుండానే తన తమ్ముడు చిన్న తిరుపాలు అధికారులతో కలిసి ఆన్‌లైన్‌లో ఎక్కించాడని వెల్దుర్తి కి చెందిన చిన్న పుల్లయ్య ఫిర్యాదు చేశారు.

**స్టాక్ మార్కెట్ పేరుతో మోసం**

లాభాలు వస్తాయని చెప్పి రూ.50,000 తీసుకుని తిరిగి ఇవ్వకపోవడంతో కృష్ణానగర్‌కు చెందిన నాయుడు ఫిర్యాదు చేశారు.

**పామాయిల్ మొక్కలు నాటుతామని చెప్పి మోసం**

మొక్కకు రూ.200 పేరుతో మొత్తం రూ.1 లక్ష తీసుకుని ఇప్పటికీ మొక్కలు నాటలేదని గూడూరు మండలం గుడిసె గుంటప్ప తెలిపారు.

**దివ్యాంగుడిపై మోసం - మొబైల్ ఈఎంఐ వసూళ్లు**

లోన్ ఇప్పిస్తానని చెప్పి ఆధార్, ఫోటోలు తీసుకుని రూ.80 వేల మొబైల్ తన పేరుతో కొనిపెట్టి ఈఎంఐ లను తన పెన్షన్ నుంచి వసూలు చేస్తున్నారని రజాక్ భాష ఫిర్యాదు చేశారు.

**నకిలీ విద్యార్హత పత్రాలతో మోసం**

నకిలీ సర్టిఫికెట్లు ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గణేష్ నగర్‌కు చెందిన మహిళ వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం

### కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ బాలికల హైస్కూల్ %cd% జూనియర్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో మా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆనంతరం బాలికల ప్రభుత్వ హైస్కూల్ నుండి మాచాని సోమప్ప సర్కిల్ వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ "ఎయిడ్స్ (హెచ్ ఐ వి) పై అవగాహన పెరగడం చాలా ముఖ్యం. HIV ఒక వ్యాధి మాత్రమే, అపోహలతో దూరం చేయాల్సినదికాదు. ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత జీవనశైలి, సమయానికి పరీక్షలు, వైద్యం ఇవన్నీ మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. సమాజంలో ఎయిడ్స్ బాధితులను మనం అంగీకరించి, వారిని వివక్ష లేకుండా ప్రోత్సహించాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, హెల్త్ కేర్ వర్కర్లు, నేషనల్ ఎయిడ్స్ సొసైటీ సభ్యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా కానట్టేనా!!??



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా నుండి నంద్యాల జిల్లాగా ఏర్పడింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదోని రెవెన్యూ డివిజన్ జిల్లా గా ఏర్పడాలన్న వాదన బలంగా ముందుకు వచ్చింది. వాస్తవానికి ఆదోనినే ముందుగా జిల్లాగా ఏర్పాటు చేసివుండాల్సింది. ఆదోని రెవెన్యూ డివిజన్ కర్ణాటక బళ్లారి జిల్లా నుండి విడిపోయిన ప్రాంతం. రాష్ట్రానికి, కర్నూలు జిల్లాకు చివరి ప్రాంతం. కాని జిల్లా ఏర్పాటు లో ఆదోని విషయాన్ని మొదటి నుండి సహేతుకంగా ఆలోచన చేయలేదు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరుగుతున్న పరిస్థితుల్లో ఆదోని ఖచ్చితంగా జిల్లాగా ఏర్పడుతుందని అందరూ భావించారు...అధికంగా ప్రచారం జరిగింది కూడా. కానీ ఇటీవల కొత్త జిల్లాల ప్రకటన వెలువడినా...ఆదోని జిల్లా కానట్టేనన్న బలమైన సంకేతం వచ్చింది. ఆదోని ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదా? లేక నాయకులు ప్రభుత్వం పై వత్తిడి తేవడంలో సరిగా పనిచేయలేదా? ప్రజలు జిల్లా కేంద్రం కావాలని ఉద్యమించినా.. ఆదోని జిల్లా చేస్తే కర్నూలు జిల్లా భూభాగం తగ్గిపోయి కర్నూలు ప్రాధాన్యత తగ్గిపోతుందన్న వాదన అంతర్గతంగా, రహస్యంగా ముందుకు పోయిందని చాలామంది నాయకులకు తెలిసినా బయటకు విమర్శించలేక పోతున్నారు. ఆదోని జిల్లా కాకపోవడంలో గాని, జిల్లా కావడంలో గాని అధికార పార్టీ ప్రధాన బాధ్యత తీసుకోవాల్సింది. జిల్లాగా ఏర్పడ లేదానికి అధికార పార్టీ ఎన్నికలకు చెప్పినా చంద్రబాబుకు సానుకూలంగా వివరించాల్సిన బాధ్యత వివరించాల్సిన బాధ్యత తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు,నాయకుల పైనే ఉంది. ఇప్పుడు ఆదోని జిల్లాగా ఏర్పాటు కాకపోతే...భవిష్యత్తులో ఇది చాలా కష్టసాధ్యం. ప్రజలు ఆదోని జిల్లా ప్రకటన వచ్చేవరకు రాజకీయ విభేదాలు వదిలి నిరంతరం ఉద్యమించాల్సిందే... ఆదోని జిల్లా కావాల్సిందే.

# ‘అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దు’

**- కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశాలు -క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాలని సూచనలు**

**పిజిఆర్ఎస్ సేవల్లో విశ్వసనీయత పెంచాలని ఆదేశం**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)** కర్నూలు నగరపాలక సంస్థ, సోమవారం (01-12-2025): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దని, సంబంధిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించి చట్టపరమైన చర్యలతో సమస్యలను పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ నగరపాలక సమావేశ భవనంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ వార్డుల నుంచి వచ్చిన 23 అర్జీలను కమిషనర్ స్వీకరించారు. ప్రజా సమస్యలపై స్పందన, సేవల్లో పారదర్శకత, పిజిఆర్ఎస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, సిపి బి. వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం వెళితే మెడబట్టి గెంటేశారు?



**మహానంది, డిసెంబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)** తాసిల్దార్ కార్యాలయంలో దళిత మహిళకు అవమానం నంద్యాల జిల్లా మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన ఒక దళిత మహిళ న్యాయం కోసం సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళింది అక్కడ తన భూమి గురించి తాసిల్దార్ కు చెప్పుకుంది తనకు అన్యాయం జరిగిందంటూ నాకు న్యాయం చేయాలని చెప్పగానే ఒకసారి గా తాసిల్దార్ దళిత మహిళపై కి రెచ్చిపోయింది. అందరూ చూస్తుండగానే పక్కనే ఉన్న అటెండర్ తో దళిత మహిళకు మెడబట్టి గెంటివేయించింది ఈ సంఘటన అందరూ చూస్తుండగా ఒక దళిత మహిళకు తాసిల్దార్ కార్యాలయంలో జరగడం బాధాకరం బాధిత మహిళలకు గాజులపల్లె రెవెన్యూ పరిధిలో కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వం వారు కొంత భూమిని జీవనోపాధి కోసం బంజర్ భూమిని ఇచ్చారు. ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది అయితే ఇటీవల బోయలకుంట్ల మెట్ట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కొంత పొలాన్ని రెవెన్యూ అధికారుల ద్వారా పట్టా? పొందినట్లు తెలుస్తుంది ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళ ముందుగా అధికారులకు ఆశ్రయించింది. న్యాయం జరగకపోవడంతో జిల్లా స్థాయి అధికారుల దృష్టికి కూడా వెళ్లినట్లు మహిళ పేర్కొంది. అయితే బాధిత మహిళ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పత్రాలు ఇవ్వడానికి వెళ్లినట్లు తెలిపింది. దళిత మహిళ అని చూడకుండా తాసిల్దార్ కార్యాలయంలో గెంటి వేయడంతో దళితుల పట్ల ఈ విధంగా ప్రవర్తిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది ఉన్నతాధికారులు న్యాయం చేయాలని బాధిత మహిళ వేడుకుంటుంది.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించండి

**- కలెక్టర్ ఏ. సిరి సూచన**

**గిరిజన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

**- ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)** పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి విద్యార్థులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సునయన ఆడిటోరియంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు, ఆలూరు, రాతన గ్రామాల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 64 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందించిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సొకర్యాలను పూర్తి స్థాయిలో వాడుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్, ప్రధాన ఉపాధ్యాయుడు శివకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్





# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ.

**గుత్తి డిసెంబర్ 01 : (రిపబ్లిక్ న్యూస్)**
.అనంతపురం జిల్లా గుత్తి ప్రభుత్వ వైద్యశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం మేరకు హాండ్స్ గుత్తి ప్రెసిడెంట్ అలివేలమ్మ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ వరల్డ్ ఎయిడ్స్ డే దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జికాశీ విశ్వనాథ చారి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ పట్టణం లోని యన్.టి.ఆర్ సర్కిల్ వరకు కొనసాగింది. విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హెచ్ఐవి గురించి కరపత్రాలు పంచుతూ ర్యాలీ సాగింది.ఆ తర్వాత యన్. టీ. ర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి హెచ్ఐవి గురించి విద్యార్థులకి తెలియజేస్తూ గుత్తి ఐసిటిసి కౌన్సిలర్ వెంకటేశులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ చారి, హాస్పటల్ సూపర్డెంట్ ఎల్లప్ప, టీబీ యూనిట్ సభ్యులు దేవదాస్ , మన్సూర్ ,హాండ్స్ ప్రెసిడెంట్ అయినటువంటి అలివేలమ్మ, మేనేజర్ రమేష్.విష్ణు,ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశులు యల్. టి అమర్ , ఏ.యన్.యం.కవిత రాధాకుమారి,శంషాద్, కృష్ణవేణి,లావణ్య పాల్గొన్నారు.

# శ్రీ మాసినేని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా టీచర్ల క్రీడా పోటీలు.



**గుత్తి డిసెంబర్ 01 :( రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణ శివారులోని గుత్తి అనంతపురం చెందిన శ్రీ మాసినేని ఇంగ్లీష్ మీడియం (సీబీఎస్ఈ) పాఠశాలలో పెద్దవడుగూరు మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీచర్ల క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రాముడు గురుప్రసాద్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పురుష ఉపాధ్యాయుల విభాగంలో క్రికెట్ ఎంపికలు, మహిళా ఉపాధ్యాయుల విభాగంలో త్రో బాల్ సెలెక్షన్లు నిర్వహించబడ్డాయి. క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొననున్నారు.
జిల్లా స్థాయి టీచర్ల క్రీడా ఎంపికలు వచ్చే డిసెంబర్ 13 మరియు 14 తేదీల్లో గుంతకల్లులో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ మసినేని అమరేంద్ర ,మాసినేని స్వాతి , ప్రధానోపాధ్యాయులు కల్యాణం శంకర్ ఇన్‌ఛార్జ్‌లు జొన్న పవన్ , కె. చంద్రశేఖర్ రెడ్డి పోటీల నిర్వహణలో చురుకుగా వ్యవహరించారు. అలాగే పీఈటీలు తిరుమలేశ్, నరసింహులు , కౌసల్య ఇతర సిబ్బందితో సమన్వయంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

# వికలాంగుల హక్కుల పుస్తక ఆవిష్కరణ

**-కలెక్టరేట్‌లో విజువల్లి ఛాలెంజ్డ్ అసోసియేషన్ వినతి**

**-సర్ లుయిస్ బ్రైలీ విగ్రహం స్థాపనకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**-జనవరి 4లోగా ఏర్పాట్లు చేస్తామని సభ్యుల ప్రతినిధులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వికలాంగుల హక్కుల చట్టం%-%2016 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాలు%-%2023లను తెలుగుతో పాటు ఇంగ్లీషులో రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా శాఖ ప్రెసిడెంట్ వీరేష్, గిరి బాబు, స్టేట్ ఉమెన్ ప్రెసిడెంట్ శైలజ తదితరులు కలెక్టర్‌ను కలిసారు. కలెక్టరేట్ ఆవరణలోని అసిస్టెంట్ డైరెక్టర్ (డిజేబుల్) కార్యాలయం పరిసర ప్రాంతంలో సర్ లుయిస్ బ్రైలీ విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కోరారు. స్థలం లభ్యమైతే జనవరి 4లోగా విగ్రహం స్థాపనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వారు వెల్లడించారు.సామాజికవేత్త డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలెక్టర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఏడి డిజేబుల్ ఫాతిమా రయిస్ పాల్గొన్నారు.

# పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట

## కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు

హైదరాబాద్, **డిసెంబర్ 01 :( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. ఢిల్లీలోని ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక ప్రక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలపై విస్తృత రౌండ్స్

**సేవల నాణ్యత, డిజిటల్ ఎంట్రీలు, ఓటీ మరమ్మతుల వేగవంతంపై దృష్టి -అడిషనల్ డీఎంఈ %డ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య సేవల నిర్వహణ, విభాగాల పనితీరును పరిశీలించడానికి అడిషనల్ డీఎంఈ %డ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఈరోజు పలు విభాగాల్లో రౌండ్స్ నిర్వహించారు. జనరల్ మెడిసిన్, గైనిక్, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సూపర్ స్పెషాలిటీ ఓటీ తదితర విభాగాల్లో రోగులకు అందుతున్న సేవలను సమీక్షించారు.డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ ఓటీ మరమ్మతుల పనులు వేగంగా జరుగుతున్నాయని, వాటిని జనవరి మొదటి వారంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఆసుపత్రిలో నెక్స్‌జెన్ ఈ–హాస్పిటల్ ఎంట్రీలు, ఓపీ రికార్డులు, యు హెచ్ ఐ డి అమలును కచ్చితంగా కొనసాగించేందుకు ప్రతి విభాగానికి ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా



నియమించి మానిటరింగ్ చేయాలని హెచ్ఓడీలకు ఆదేశించారు.నర్సింగ్ విభాగంలో ప్రతినెల డ్యూటీ రోస్టర్‌ను రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలని నర్సింగ్ సూపరింటెండెంట్‌కు సూచించారు.ఎంసిహెచ్ మరియు పీడియాట్రిక్ విభాగాల్లో రక్త నమూనాలను విభాగంలోనే సేకరించి, రిపోర్టులు అదే విభాగం ద్వారా అందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆసుపత్రి వైద్యసిబ్బంది ఎవరు అవుట్‌సైడ్ ల్యాబ్‌కు కేసులు రిఫర్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వైద్యులు




సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, అదనంగా సెక్యూరిటీ సిబ్బంది మాన్‌పవర్ పెంపును సూచించారు.శానిటేషన్ అన్ని విభాగాల్లో సమర్థవంతంగా జరిగేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి, ఆర్ఎంఒ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, ఏఆర్ఎంఒ డా. క్లింటన్, డా. సునీల్ ప్రశాంత్, ఏపీ ఎంఎస్ ఐడిసి ఈఈ చిరంజీవులు, డిఇ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి వెళ్లి పింఛన్లు స్వయంగా పంపిణి చేసిన

## రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్.

**గుత్తి డిసెంబర్ 01 : (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజవర్గం గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 12 13, 15, 22 వ వార్డులలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణి కార్యక్రమంలో అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ స్వయంగా పాల్గొన్నారు.వార్డులలో ప్రతి లబ్ధిదారుల ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఇదే వార్డులలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా అమలుచేసిన పథకాలు, అభివృద్ధి, తదితర వివరాలను స్వయంగా వెంకటశివుడు యాదవ్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమని, సంపద సృష్టించి, పేదలకు పంచుతామని పేర్కొన్నారు.



గత ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలతో సమయం వృధా చేయమని, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వివరించారు.సమాజంలో ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు సిఎం చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం ద్వారా పేదలను అదుకుంటారని తెలిపారు.ఎన్ డి ఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలుపరచడం



జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ సీనా,సుంకన్న,సుధాకర్ నాయుడు, సుధాకర్ ,ఎస్ ఎం భాష, పిల్లెల్లి కృష్ణ, శివ ,రంగస్వామి,కుల్లాయప్ప, పవన్ , దేవేంద్ర, నిజం, చాంద్ బాషా,ఈరన్న గౌడ్ ,వాల్మీకి రాము,రాహుల్, రామంజి ఆచారి, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల్లో భావోద్వేగాల సమతుల్యత అవసరం

**ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నరసమ్మ**

**మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం పెంచాలని సూచన. - 'ఈజ్' కార్యక్రమం ద్వారా అవగాహన**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
వైద్య విద్యార్థులు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నరసమ్మ తెలిపారు.
కర్నూలు మెడికల్ కాలేజీలోని నూతన లెక్చర్ గ్యాలరీలో సోమవారం నేషనల్ మెడికల్ కౌన్సిల్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మార్గదర్శకాల మేరకు తొలి సంవత్సరం వైద్య విద్యార్థుల కోసం "ఎమోషన్స్ అసిస్టెంట్ ఇన్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్ (ఈజ్)" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ విద్యార్థులు ప్రతిరోజూ పాఠాలు క్రమపద్ధతిలో పూర్తి చేసుకోవడం, సిలబస్‌ను



సమయానుకూలంగా అర్థం చేసుకోవడం, తరచూ మెంటర్లను సంప్రదించడం అవసరమని సూచించారు. చిన్నపాటి మానసిక సమస్యలు వచ్చినా ఆలస్యం చేయకుండా వెంటనే మెంటార్స్‌ను సంప్రదించాలని, కళాశాల తరఫున పూర్తి సహాయం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.సైకియాట్రి విభాగాధిపతి డా. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల మానసిక ఆరోగ్య సేవలను విభాగం అందిస్తుందని



తెలిపారు. ఏ మానసిక ఇబ్బందులైనా వెంటనే తమ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.ఈజ్ మాస్టర్ ట్రైనర్ డా. నెల్సన్ వినోద్ మోజెస్ విద్యార్థుల్లో సాధారణంగా కనిపించే ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆరోగ్య సమస్యలు, వాటిని ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య నిరోధక చర్యలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు డా. సోమశేఖర్, డా. యతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ పీజీ ఫలితాల్లో కేయంసి సత్తా

## - స్టేట్ ర్యాంకులతో మెరిసిన విద్యార్థులు

**ఫిజియాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, ఫార్మకాలజీ విభాగాల్లో స్టేట్ రెండో, మూడో ర్యాంకులు - ప్రిన్సిపాల్, విభాగాధిపతుల అభినందనలు**





డా. ఆర్. ధారణి, ఫార్మకాలజీ స్టేట్ థర్డ్ ర్యాంక్..



డా. కొప్పోలు కీర్తన, స్టేట్ సెకండ్ ర్యాంక్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం.

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో కర్నూలు మెడికల్ కాలేజ్ (కేయంసి) విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుకున్నారు. ఫిజియాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, ఫార్మకాలజీ విభాగాల విద్యార్థులు స్టేట్‌లో రెండో, మూడో ర్యాంకులు సాధించి కాలేజీకి గౌరవాన్ని తీసుకువచ్చారు.
కేయంసి ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ ఈ విజయాన్ని పురస్కరించుకుని సంబంధిత విభాగాల విద్యార్థులతో పాటు విభాగాధిపతులను అభినందించారు. తనను కలిసి వచ్చిన కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సింధియా శుభప్రద, ఫిజియాలజీ విభాగాధిపతి డా. సుధారాణి, ఫార్మకాలజీ విభాగాధిపతి డా. రాజేశ్‌లను మంచి ఫలితాలు సాధించడం పట్ల అభినందించారు.

**స్టేట్ ర్యాంకులు సాధించిన వారు:**
కమ్యూనిటీ మెడిసిన్:
కొప్పోలు కీర్తన – స్టేట్ 2వ ర్యాంక్ (592 మార్కులు)థియరీలో స్టేట్ 1వ ర్యాంక్
ఫిజియాలజీ:డా. డి. మౌనిక –స్టేట్ 2వ ర్యాంక్,డా. పి. యశ్వంత్ – స్టేట్ 3వ ర్యాంక్ఫార్మకాలజీ:డా. ఆర్. ధారణి – స్టేట్ 3వ ర్యాంక్ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్లు డా. అరుణ, డా. రేణుక, డా. రవి నాయక్, పుష్పలత, ప్రసన్న రాణి, నాగరాజు, అలాగే ఫిజియాలజీ విభాగ అసోసియేట్/అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ఎలిజబెత్ రాణి, డా. ఉమా మహేశ్వరి, డా. లక్ష్మి, డా. సురేష్ బాబు, డా. భాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.
ఫిజియాలజీ విభాగంలో 0.3% తేడాతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, కమ్యూనిటీ



డాక్టర్ డి. మౌనిక70.2 శాతం మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్, ఫిజియాలజీ విభాగం



డా. పి. యశ్వంత్ రాష్ట్రంలో 3వ ర్యాంక్ ఫిజియాలజీ విభాగం

మెడిసిన్ విభాగంలో రెండు మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ చేజారినట్లు విభాగాధిపతులు తెలిపారు. రాబోయే సంవత్సరంలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# హెచ్ఐవితో జీవిస్తున్న వారు అధైర్యపడవద్దు

## ఏఆర్టీ మందులతో ఆరోగ్యమైన జీవితం సాధ్యం : కలెక్టర్ డా. ఏ. సిరి

**ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించిన జిల్లా యంత్రాంగం- కర్నూలు జిల్లాలో హెచ్ఐవి ఇన్సిడెన్స్ 0.57% మాత్రమే**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ఏఆర్టీ మందులను నిరంతరం సక్రమంగా వాడితే ఆరోగ్యంగా, సాధారణ జీవితాన్ని గడపవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే %-% 2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ%-%నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు సజీవ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో హెచ్ఐవి ఇన్సిడెన్స్ 0.57 శాతం మాత్రమేనని, ప్రస్తుతం 7 వేల మందికి పైగా ఏఆర్టీ మందులు వాడుతున్నారని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్ పై ఎన్నో అపోహలు సమాజంలో ఇంకా కొనసాగుతున్నందున, బాధితుల పట్ల ఎలాంటి వివక్ష లేకుండా మానవీయతతో వ్యవహరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హెచ్ఐవికి సంబంధించిన ఆధునిక, ప్రభావవంతమైన మందులు అందుబాటులో ఉన్నాయని, వీటిని సకాలంలో వాడితే సాధారణ జీవితం కొనసాగించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, అనుమానం ఉన్నవారు నిర్భయంగా పరీక్షలు చేయించుకోవాలని, ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స మరింత ప్రభావవంతంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ జాఫ్రుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతన్న మీకోసం కార్యక్రమాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటిస్థానం

## వారాంత కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రదర్శన - జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం అమలు, రైతులకు పంచ సూత్రాల వివరాలు అందజేయడం, ఫోటోల అప్‌లోడింగ్ వంటి అన్ని విభాగాల్లో కర్నూలు జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.




సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతన్న మీకోసం, పారిశుధ్యం, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై మండల ప్రత్యేకాధికారులు, విభాగాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.
కలెక్టర్ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి రైతులకు పంచ సూత్రాలు వివరించడంలో కర్నూలు జిల్లా అత్యుత్తమంగా పనిచేసిందని తెలిపారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో రైతు సేవా కేంద్రాలలో జరగనున్న వర్క్‌షాప్‌ను అత్యుత్తమంగా నిర్వహించాలని ఆదేశించారు.
3 నెలల తర్వాత డ్రిప్ ఇరిగేషన్ ఏరియా, క్రాప్ డైవర్సిఫికేషన్, నాచురల్ ఫార్మింగ్ ఎంత శాతంలో పెరిగాయో వివరమైన నివేదిక ఇవ్వాలని సూచించారు.
జిల్లాలో ఎఫ్‌పిఓల సంఖ్య, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ యూనిట్లు, హార్టికల్చర్ ఏరియా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0**
డిసెంబర్ 5న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జరగనున్న సమావేశం ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సామాజిక కార్యకర్తలను ఆహ్వానించాలని సూచించారు.

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై దృష్టి**
ఎలెక్టోరల్ మ్యాపింగ్‌లో కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని ఏఈఆర్‌ఓలకు నిర్దేశించారు.
పిజిఆర్ఎస్ రీ%-%ఓపెన్ కేసులు
రీ వెరిఫికేషన్ చేసి, అర్జీదారులకు ఎండార్స్మెంట్‌ను స్వయంగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో 12 రోజులుగా పెండింగ్‌లో ఉన్న అర్జీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, లాగిన్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**100% పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ లక్ష్యం**
ప్రజలు ఇవ్వగలిగే ఫీడ్‌బ్యాక్‌లో 100 శాతం సానుకూల స్పందన వచ్చేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2.37 లక్షల లబ్ధిదారులకు రూ.104.32 కోట్ల పెన్షన్ల పంపిణీ

## ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందజేసిన కలెక్టర్ డా. ఏ. సిరి - లబ్ధిదారుల సమస్యలు స్వయంగా తెలుసుకున్న అధికారులు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ నెలలో జిల్లాలో అర్హులైన 2,37,733 మంది లబ్ధిదారులకు రూ.104.32 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.
సోమవారం ఉదయం కృష్ణనగర్‌లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఉరుకుంద, వడ్డే నాగరాజు లకు వికలాంగుల పెన్షన్, పుల్లమ్మ, చిన్న హుస్సేన్‌లకు వృద్ధాప్య పెన్షన్, వసుంధర, లక్ష్మీదేవి లకు వితంతువు పెన్షన్లు అందజేశారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, పెన్షన్ సమయానికి అందుతోందా, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. సొంత ఇల్లు లేనివారి విషయంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేశారా? తాగునీటి సమస్య ఏమైనా ఉందా? అనేది కూడా ప్రశ్నించారు.
కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దంచిన దిత్వ.. ముంచెత్తిన వాన...

## నీట మునిగిన పంట పొలాలు.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్.**
గత రెండు మూడు రోజులుగా ఎడ తెరఫీ లేకుండా కురుస్తున్న దిత్వ తుఫాన్ సోమవారం దంచి కొట్టింది. మూడు రోజులుగా ముంచేత్తిన వానతో పంటపొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. ఏడాథెరఫీ లేని వర్షానికి రాజంపేట, రైల్వే కోడూరు పట్టణ ప్రాంతాళలోని రహదారులు వంకలను తలపించాయి. దీంతో పట్టణ ప్రాంతాలలో రోడ్ల పై చిరువ్యాపారాలు చేసుకొని జీవనం గడిపే వ్యాపారుల పరిస్థితి రోడ్ల పై నీరు ప్రవహించి వాగులును తల్పించి ఏడతేరపి లేకుండా కురుస్తున్న వర్షానికి చిరువ్యాపారులు గత మూడురోజులుగా వ్యాపారాలు లేక నష్ట పోయారు. ఈ దిత్వ తుఫాను ప్రభావంతో గ్రామీన ప్రాంతాళలోని రహదారులు బాగా దెబ్బతిన్నాయి. పంటపోలాలలోకి వర్షపు



నీరు చేరి పూర్తి స్థాయిలో పంటలు నీట మునిగాయి. మరో రెండు మూడు రోజుల పాటు దిత్వ తుఫాను విజరుంభిస్తే రైతులకు పంట పొలాలలోకి నీరు చేరి తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందు తున్నారు. గత రెండు మూడు రోజులుగా ఏడథెరఫీ లేకుండా దంచి కొడుతున్నా దిత్వ తుఫాన్ తో వీస్తున్న ఈ దుర గాలులు, ప్రజలను ఇళ్లనుంచి బయట కు వచెందుకు బాగా ఇబ్బందిగా ఉంది వృద్ధులు, పిల్లలు తుఫాన్ గాలుల చలికి గజ గజ వణికి పోతున్నారు. దీని ప్రభావం తో ప్రభుత్వం జిల్లాలో అలెర్ట్ ప్రకటించి, పాఠశాల లకు సోమవారం సెలవులు కూడా ప్రకటించింది. ఈ రెండు నియోజకవర్గా లలో రైల్వే అందర్ బ్రిడ్జ్ లు పనులు పూర్తి కాక పోవడం తో పట్టణ, గ్రామీన ప్రాంతాళలోని ప్రజలు వాటిలోకి నీరు చేర డంతో ద్విచక్ర వాహనాలకు, ప్రజల రాకపోకలకు బాగా ఇబ్బంది కల్గిస్తుంది. దంచి కొడుతున్న దిత్వ తుఫాన్ ప్రజలు, రైతుల గుండెలో గుబులు పుట్టిస్తున్నాయి.

# ప్రతిపక్ష హోదాలో రాజంపేట ఎన్నికల సభలో ఇచ్చిన హామీ అధికారం లోకి వచ్చాక మరిచారాబాబుగారు.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 1రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేటను జిల్లా కేద్రం చేస్తానని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష హోదాలో రాజంపేట ఎన్నికల సభలో ఈ ప్రాంత ప్రజలకు ఎన్నికలసభ సాక్షిగా ఇచ్చిన మాటను అధికారం లోకి వచ్చాక మరిచారాబాబుగారు అని ఏపీ రాష్ట్ర యస్ సి సెల్అధ్యక్షుడు కదిరిగాళ్ల శాంతయ్య సోమవారం ఒక ప్రెస్ నోట్ ద్వారా ఆయనని ప్రశ్నించారు,
గత వైసిపి, ప్రభుత్వం చేసిన తప్పు, నేడు కూటమి,ప్రభుత్వం కొనసాగిస్తున్నది, జిల్లాల పునర్విభజన విషయంలో కూటమి ప్రభుత్వం, పునరా లోచన చేసి, ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని, కేవలం రాయచోటి ప్రాంతానికి లబ్ధి చేకూర్చడానికై రాజంపేట,రైల్వే కోడూర్ నియోజకవర్గాల ప్రజల బాధలను పట్టించుకోకుండా వారి భవిష్యత్తు అవసరాలను గుర్తించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుందన్నారు ఎన్నికల సభలో రాజంపేట వేదికగా, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏర్పడితే రాజంపేటను జిల్లాగా చేస్తామని బహిరంగంగా రాజంపేట ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చిన మాట పాలక పక్షములోకి వచ్చిన తర్వాత ఎలా మర్చిపోయారో తెలియడం లేదన్నారు,ఈనియోజకవర్గా లలో జిల్లా ఏర్పాటుకు కావలసిన ఆదాయ వనరులు, రెవిన్యూ భూములు కార్యాలయాలు, నిండుగా ఉన్నాయని, ప్రతిపక్షం నుండి పాలక పక్షంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు ప్రజల బాగోగుల కోసం, పాటుపడాలని ఈ ప్రాంత నాయకులను కోరుతున్నానన్నారు మీరందరూ తిరగబడి పోరాటం చేయకుండా కేవలం వాళ్ల స్వలాభం కోసం పనిచేస్తున్నారని ఇది ఎప్పటికీ మంచిది కాదు అన్నారు ప్రభుత్వం, పదవులు శాశ్వతం కాదు అని, మన ప్రాంత అభివృద్ధి మన పిల్లల భవిష్యత్తు శాశ్వతం అని, వీటన్నిటిని గుర్తించి జిల్లా కేంద్రం గా రాజంపేటను ఎంపిక చేయాలని, పూర్తిస్థాయ లో ప్రభుత్వం వెల్లడించక ముందే ప్రజల గొంతు కను, ఇబ్బందులను ప్రభుత్వానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులదే అన్నారు అవసరమైతే మీరు మీ పదవులన కు, రాజీనామాలకు సిద్ధం కావాలని ఈ తరుణం వదులుకుంటే తిరిగి రాదని, అన్ని రాజకీయ పార్టీలు కలుపుకొని రాజంపేట కేంద్రంగా ప్రకటించే వరకు రాస్తారోకులు బందులు,ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన పార్టీలకు అతీతంగా కోరారు

# పెన్షన్ పంపిణీ చేసిన ఏపీజీ అండ్ బిసి డైరెక్టర్.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం రైల్వే కోడూరు లోని రైల్వే స్టేషన్ రోడ్డు మరియు హరిజనవాడ అరుంధతివాడ గ్రామాలలో సోమవారం రాష్ట్ర ఏపీజీ అండ్ బిసి డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1వ తారీఖున పేదలకు పంపిణీ చేస్తున్న పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకూటమి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని వారి అభివృద్ధి కోసం ఆ కుటుంబ సంతోషం కోసం ఆ ఇంటి పెద్ద కొడుకుగా నారా చంద్రబాబునాయుడు అతను ఎలా ఒకటో తారీఖున పెన్షన్ ఇవ్వడం వలన ప్రజలు ఆనందంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయనకు వారు ధన్యవాదములు తెలుపుకున్నారు
ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న మహత్తర కార్యక్రమం ప్రప్రదంగా చెప్పాలంటే పెన్షన్స్ కార్యక్రమం ప్రతినెలా మొదటి తారీఖున వాడడం ఈ యొక్క పెన్షన్ కార్యక్రమంలో ఏపీజీ అండ్ బిసి డైరెక్టర్ పులెల రమేష్ బాబు పాల్గొన్నారు ప్రజల ఆనందాన్ని చూసి విలేకరుల మధ్య ఇలా పంచుకున్నారు ప్రజలు మా పెద్ద కుమారుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా నెలలో మొదటి తారీఖున తప్పనిసరిగా ఫంక్షన్స్ ఇస్తున్నారు మేము ఆనంద ఉత్సాహాలతో సంతోషిస్తున్నారు కలకాలం ఆయన ప్రభుత్వం ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారని ఆయన సంతోషిస్తూ మాతో ఈ విషయాన్ని విలేకరుల మధ్య పంచుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పారదర్శకతకు ప్రాధాన్యం

**ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి నిర్ణీత గడువు లోపే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వినతులు స్వీకరించి కలెక్టర్ మాట్లాడారు.
ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఏ పరిస్థితుల్లోనూ బై అండ్ సాల్ కు వెళ్లనీయకూడదని ఆమె అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోపే సమస్యలను పరిష్కరించేలా అన్ని శాఖాధికారులు కట్టుబడి పనిచేయాలన్నారు.
ప్రతి అర్జీదారుని ప్రత్యక్షంగా కలిసేందుకు ప్రయత్నించి, వారి సమస్యను అర్థం చేసుకుని తగిన సమాధానం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రజల అర్జీలు కేవలం ఫైళ్లుగా కాకుండా వారి నిజమైన సమస్యలుగా చూడాలని, ప్రతి కేసు పరిష్కారం ప్రజా సేవకు ప్రతిబింబం కావాలని ఆమె చెప్పారు.
బాధ్యత, క్రమశిక్షణ, పారదర్శకతతో శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్








**నంద్యాల క్రైం, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ ఆంధ్ర2047 విజన్ ప్లాన్ లో భాగంగా, నంద్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నంద్యాల మున్సిపల్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సివిఏపి)ను రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి, వాటి అమలును వేగవంతం చేయడానికి ఈ యూనిట్ ఒక కీలక వేదికగా పనిచేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడానికి ఈ సివీఏపీ యూనిట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక లక్ష్యాలను ఈ యూనిట్ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంపీపీ ప్రభాకర్, ఎమ్మార్వోలు శ్రీనివాసులు, వాణి, ఎంపీడీవోలు సుగుణ శ్రీ, అమనుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు పబ్బతి వేణుగోపాల్, ముల్లా ఇలియాజ్ బాషా, చెన్నయ్య , ఎంఇ గుర్రప్ప, టిడిపి నాయకులు కామిని మల్లికార్జున, బుగ్గ రాముడు, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి జిల్లా కలెక్టర్ 10,000 రూపాయల విరాళం

### జిల్లా అధికారులు, ఉద్యోగులను కూడా విరాళాలకు ఆహ్వానం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 1)**
దేశ రక్షణలో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ లో అధికారులను ఆహ్వానించారు.
ఈ సందర్భంగా, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తనవంతుగా 10,000 రూపాయల విరాళం ప్రకటించారు. కలెక్టర్ పిలుపునిచ్చి, ప్రతి ఉద్యోగి, అధికారి, తమవంతుగా సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు అనురాధ, కొండయ్య, సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** 24వ వార్డు టిడిపి కార్యకర్త షేక్ హజరత్ బిలాల్ కుమారుడు సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరాం రాయల్ మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ డైరెక్టర్ గీతాకృష్ణ అరెస్టు చేయాలి.

### - పూలమరెడ్డి మల్లికార్జున డిమాండ్.




**ఓబులవారిపల్లి డిసెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్.**
సీనియర్ సినీ దర్శకుడు గీతాకృష్ణ ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని దళిత నాయకుడు రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పూలమరెడ్డి మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎస్సీ రిజర్వేషన్లపై ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సోమవారం రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాల నాయకులు కలిసి రావాలని ఆయన కోరారు
అన్ని సంఘాల నాయకులు కలిసి అడిషనల్ ఎస్పీకి గీతా కృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా ఆయనపై చట్టపరంగా చర్య తీసుకోని జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు దళితులంటే ఆయనకు చిన్న చూపుగా ఉందని ఈ సందర్భంగా ఆయన గీతాకృష్ణ పై మండిపడ్డారు

# సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి అనంత సంతాపం


**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశాబ్దాల పాటు జర్నలిజంలో కొనసాగిన కాలవ రమణ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చారని గుర్తు చేసుకున్నారు. మరీ ప్రధానంగా వ్యవసాయం, కరువు, సాగునీటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తూ అనేక కథనాలు రాశారని పేర్కొన్నారు. నిబద్ధత, నిజాయితీతో జర్నలిజంలో రాణించిన కాలవ రమణ అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.ద



మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ

# ఘనంగా లైబ్రరీ అసిస్టెంట్ గా దేశినేని సుబ్బరాయుడు పదవీ విరమణ సన్మాన సభ

**మహానంది డిసెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్):-**
పాఠశాలలలో లైబ్రరీ అసిస్టెంట్ గా దేశినేని సుబ్బరాయుడు 22 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని ఎంఈవోలు రామసుబ్బయ్య,విజయ్ కుమార్ లు పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో లైబ్రరీ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన సుబ్బరాయుడు దంపతులను ఇన్చార్జి హెచ్ ఎం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా వీరికి విద్యార్థులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.పలువురు లైబ్రరీ అసిస్టెంట్ సేవలను కొనియాడారు.అనంతరం మేళ తాళాల నడుమ ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎంవో మాధవిలత,ఉయ్యాలవాడ ఎంఈఓ ప్రతాపరెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ భూపాల్,తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయ అధికారులు మధు,రవిరాజు,పలువురు పాల్గొన్నారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 45 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందిస్తాం - ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**నంద్యాల క్రైం, డిసెంబరు 1, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 45 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.





### ఫిర్యాదులలో కొన్ని

1. 31-01- 2025 న ఓలా కంపెనీ స్టోర్ నంద్యాల నందు ఎలక్ట్రికల్ స్కూటర్ కొనాలని 1,96,093/- రూపాయలను చెల్లించినాను కానీ ఇంతవరకు స్కూటర్ ఇవ్వకుండా తిరిగి డబ్బులు ఇవ్వకుండా నంద్యాల ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ కంపెనీ స్టోర్ వారు కాలయాపన చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన బాలరాజు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2.ఫైనాన్స్ లో ఉన్న ఏపీ 16 సిజే 9997 కారు తనదేనని చెన్నకేశవ కార్ కన్సల్టెన్సీకి చెందిన చెన్నకేశవ అతని భార్య వారం రోజులలో నీ పేరు మీద ట్రాన్స్ఫర్ చేస్తానని చెప్పి ఉద్దేశపూర్వకంగా నన్ను మోసం చేయాలని నా వద్ద నుండి 3,10,000/-డబ్బులు తీసుకొని తప్పుడు అగ్రిమెంట్ చేయించి నన్ను మోసం చేసినారు.కావున నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన షేక్.హుస్సేన్ భాష జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3.చౌటుకూరు గ్రామం రైతుల పొలాలకు వెళ్లే అనుభవం గల రాస్తాపై కొంతమంది వ్యక్తులు ముళ్ళు రాళ్లు వేసి అడ్డంకులు సృష్టించడం జరిగిందని న్యాయం చేయండని చౌటుకూరు గ్రామానికి చెందిన శ్రీను జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# ఎయిడ్స్ నియంత్రణ అందరి బాధ్యత

### డియంఎచ్ఓ డా.ఈబి.దేవి



**అనంతపురం వైద్యం, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు స్9సోమవారం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి సప్తగిరి సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎన్. రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డియంఎచ్ఓ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి నియంత్రణకు జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఈరోజు అవగాహన ర్యాలీ ద్వారా యువతలో హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.- సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా.జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కాలేజీలు, స్కూళ్ళలో అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ వంటి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అనంతపురం సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.సుబ్రమణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ డా. హేమలత, డెమో నాగరాజు, ఎచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్.ఈ.ఓ. గంగాధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, అనంత నెట్వర్క్ వీరాంజనేయులు, రామకృష్ణా రెడ్డి, వారి సిబ్బంది, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ గిరిధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణుప్రియ, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ కిష్టప్ప, వారి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది, ఏఆర్టి కేంద్రం వైద్యాధికారులు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం, ప్రతిజ్ఞతో ముగిసింది. అనంతరం వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాలో హెచ్.ఐ.వి నియంత్రణకు కృషి చేసిన అనంతపురం ఐసిటిసి, ఏ.ఆర్.టి. లింక్ ఏ.ఆర్.టి, ఎన్జిఓలకు డియంఎచ్ఓ, డిఎల్ఏటిఓ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేయడం జరిగింది.






# జర్నలిస్ట్ కుటుంబానికి లక్ష రూపాయలు -కాలవ రమణ మృతికి ఎమ్మెల్యే సురేంద్రబాబు సంతాపం

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం సంబంధించిన సీనియర్ జర్నలిస్టు కాలవ రమణ మృతి పై కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సంతాపం ప్రకటించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టుగా కాలవ రమణ అనేక పత్రికల్లో పని చేయడమే కాకుండా సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తిగా తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతోనూ ప్రజా సంఘాలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. సామాజిక ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడమే కాకుండా, అణగారిన వర్గాల ప్రజల వానిని వినిపించారని తెలిపారు. రమణ మృతి జర్నలిస్టులకు తీరని లోటు అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి తన వంతుగా లక్ష రూపాయలు సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. విలువలతో కూడిన జర్నలిజం చేయడం వల్ల రమణ ఆర్థికంగా ఎటువంటి ఆస్తులు సంపాదించుకోలేకపోయారని తెలిపారు. ఆ కుటుంబానికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No: 2023/87888



## సాగుభూమికి పట్టాలివ్వాలని గిరిజనుల ధర్నా




**బండి ఆత్మకూరు, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):-** గత 40 సంవత్సరాల నుంచి భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు ధర్నా చేపట్టారు. మండలంలోని ఈర్నపాడు మజర గ్రామమైన నాయిని చెరువు గిరిజన గూడెం గిరిజనులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,గిరిజన సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజాసంఘాల నాయకులు కుళాయి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్యలు గిరిజనులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయిని చెరువు గిరిజన గూడెంకు చెందిన 13 కుటుంబాలు గత 40 సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగించేవారన్నారు. కానీ వారికి ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎండా కారు పంట వేయరాదని గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి హక్కు అనుభవంలో ఉన్న గిరిజనులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పద్మావతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుబ్బరాయుడు, రామచంద్రుడు రాజు, గిరిజనులు భూమిని గుండన్న, నాగమ్మ,లక్ష్మీదేవి, సుబ్బమ్మ, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపర్చండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారీ గణియా**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవల పట్ల ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరిచే విధంగా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజీఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆమె శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత మేరకు చేరుతున్నాయనే అంశంపై వివిధ మార్గాల్లో ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. వాటిలో వైద్యఆరోగ్య, దేవాదాయ, సర్వే, వ్యవసాయ శాఖలపై ప్రజల నుండి మిశ్రమ స్పందన లభించిందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ విషయంలో 63 శాతం ప్రజలు సంతృప్తి, 37 శాతం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతపై 57 శాతం సంతృప్తి, 43 శాతం అసంతృప్తి వ్యక్తమైనట్లు వెల్లడించారు. శ్రీశైల నియోజకవర్గంలో వైద్యసేవలను మెరుగుపర్చే అంశంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని డీఎంహెచ్ఓకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖలో భాగంగా బేతంచర్ల శ్రీ మద్దిలేటిస్వామి దేవస్థానంలో త్రాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, ప్రసాద నాణ్యతను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖపై ప్రజా అభిప్రాయం సందర్భంగా, జిల్లాలో ఎరువుల లభ్యతపై 39 శాతం సంతృప్తి, 61 శాతం లోపాలున్నట్లు ప్రజలు తెలుపడంతో, ఆ విషయంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆమె ఆదేశించారు. సబ్సిడీ విత్తనాల సరఫరా అంశంలోనూ స్పష్టమైన వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో, సమర్థతతో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అర్జీల ఆడిట్ ను వేగవంతంగా పూర్తి చేయండి

**రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి**

**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 278 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు అర్జీల ఆడిట్ ను త్వరితగతిన ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ కేసులకు సంబంధించి 1694 కేసులు పెండింగ్ లో ఉండగా, అందులో పంచాయతీరాజ్ శాఖలో 364, విద్యుత్ శాఖలో 114, పోలీసు శాఖలో 95, మైనారిటీ సంక్షేమ శాఖలో 43, హౌసింగ్ శాఖలో 39, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 36, సర్వే శాఖలు 26, ఆర్డబ్ల్యూఎస్ 26 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ కు సంబంధించి 494 అర్జీలు ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆత్మకూరు ఆర్డీఓ వద్ద 77, డోన్ ఆర్డీఓ వద్ద 77, నంద్యాల ఆర్డీఓ వద్ద 70 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వేగవంతంగా పరిష్కరించాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

గడివేముల మండలం గడిగరేవుల గ్రామ రైతులు తమ పొలాలలో పవర్గ్రిడ్ సంస్థ హైటెన్షన్ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వల్ల భూవిలువ తీవ్రంగా పడిపోయిందని, అలాగే ఆ తీగల కారణంగా ట్రాక్టర్లు మరియు డ్రోన్ల ద్వారా పిచికారీ పనులు చేయడం ఎంతో ఇబ్బందిగా మారిందని పేర్కొంటూ, తగిన న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు.

కోవెలకుంట్ల మండలం కలుకట్ల గ్రామానికి చెందిన చాకలి మద్దిలేటి, తాను వికలాంగుడనని, ప్రయాణానికి సౌలభ్యం కోసం విద్యుత్ ఆధారిత ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు అర్జీ అందజేశారు.

శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన డి. హరిప్రసాద్ రెడ్డి, తన పొలం నీటిముంపులో కోల్పోయిన నేపథ్యంలో పునరావాస జిఓ%-%98 ప్రకారం ఉద్యోగావకాశం కల్పించాలంటూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# హెచ్ఐవితో జీవిస్తున్నవారు అధైర్యపడవద్దు

**- సరైన చికిత్సతో ఆరోగ్య జీవనం సాధ్యం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ఐ అందరూ సమానమే - హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు నిర్వహించే ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాన హక్కులు కలిగినవారే.... సరైన మందులు, సమయానికి చికిత్సతో దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు" అని తెలిపారు. బాధితుల పట్ల ఏ విధమైన వివక్ష, అపోహలు సమాజంలో ఉండకూడదని, హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రక్తాన్ని స్వీకరించే ముందు తప్పనిసరిగా పరీక్షించుకోవడం, సురక్షిత జీవన విధానాలు పాటించడం ప్రతి కుటుంబం అనుసరించాల్సిన బాధ్యత అని కలెక్టర్ సూచించారు. తరువాత హెచ్.ఐ.వి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న కలెక్టర్, "సమయానికి పరీక్ష – సమయానికి చికిత్స – సురక్షిత జీవనశైలి ఎయిడ్స్ నివారణకు ప్రధాన ఆయుధాలు" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, డీసిహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ మరోసారి సీఎం అయి ఉంటే

# ప్రజల్ని కూడా తాకట్టు పెట్టే వాడు

**పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి -నగరంలోని పలు ప్రాంతాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**వెయ్యి రూపాయలు పింఛన్ పెంచేందుకు జగన్ కు ఐదేళ్లు పట్టిందన్న ఎమ్మెల్యే**






**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయి ఉండి ఉంటే ప్రజల్ని కూడా తాకట్టు పెట్టేవాడని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి బీజేపీ, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు. రాజీవ్ కాలనీ పంచాయతీలోని మరాఠీ కాలనీ, 16 డివిజన్ లోని బాబా నగర్, 38వ డివిజన్ కొవ్వూరు నగర్ లలో పింఛన్ల పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని.. తాము అధికారంలోకి వచ్చాక ఒక్క సంతకం తోనే వెయ్యి రూపాయలు పింఛన్ పెంచినట్టు చెప్పారు. అలాగే కీలకమైన ఐదు హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవతో పాటు అనేక హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి పెట్టుబడులు రాక ఉద్యోగాలు లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. గతంలో విశాఖపట్నంలో తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను కూడా జగన్ రెడ్డి తాకట్టు పెట్టారన్నారు. మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయి ఉంటే.. ప్రజల్ని కూడా ఎక్కడో ఒక చోట తాకట్టు పెట్టే వారన్నారు. ఇటీవల నిర్వహించిన విశాఖలో నిర్వహించిన సమ్మిట్ లో 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని.. 16 లక్షల 32వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ హాయంలో ఒక ఎంపీ కియా పరిశ్రమను బెదిరించి తమ వారందరికీ వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. దానివల్ల ఎన్నో పరిశ్రమలు రాకుండా పోయాయన్నారు. ప్రస్తుతం కియాతో పాటు అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తున్నారన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ను ఏర్పాటు చేసి ప్రతి ఇంట ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. కింది స్థాయి కార్యకర్త దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ బాలస్వామి, ఎంపీడీవో దివాకర్, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు గాజుల ఆదెన్న, కొండవీటి భావన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలిత్ కుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బెస్త పవన్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు లింగమయ్య స్వామి, డాక్టర్ హరి, రియాజ్, కేశవ నాయుడు, బెస్త అంజి, బాబు, నరేంద్ర చౌదరి, దాడి మల్లికార్జున, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, కంటాదేవి, వడ్డే భవాని, శోభ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా బిజ్జం సుబ్బారెడ్డి



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర అధినాయకత్వం వివిధ మోర్చలకు జిల్లా అధ్యక్షుల నియామకం చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర అధినాయకత్వం సూచన మేరకు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు బిజెపి కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా బండి ఆత్మకూరు మండలం, కాకనూరు గ్రామానికి చెందిన రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత బిజ్జం వెంకటసుబ్బారెడ్డిని నియమించినట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి క్రియాశీలకంగా పని చేస్తూ గతంలో ఉమ్మడి జిల్లాలో కార్యవర్గ సభ్యుడిగా చేశారని తెలిపారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేయడమే కాకుండా ఆళ్లగడ్డ ఇన్చార్జి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసి అన్నమయ్య జిల్లా ఇన్చార్జిగా, పార్టీ ఉపాధ్యక్షులుగా అనేక పదవులు చేపట్టిన అనుభవం ఆయనకు ఉందన్నారు. అలాగే బిజ్జం సుబ్బారెడ్డి బండి ఆత్మకూరు మండలంలో గత 30 ఏళ్లుగా ప్రవేట్ విద్యాసంస్థలు నడుపుతూ అక్కడ ప్రజలతో సత్సంబంధాలు కలిగి సామాజికంగా మంచి ఖ్యాతి సాధించారన్నారు. అనంతరం కిసాన్ మోర్చా నూతన జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని తనకు కల్పించిన రాష్ట్ర పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందరి సహాయ సహకారాలతో పార్టీ పెద్దలు తనకు ఈ బాధ్యత అప్పజెప్పారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డిని పలువురు కూటమి నేతలు,విద్యావేత్తలు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో యస్.సంజీవ కుమార్ బాధ్యతలు



**మహానంది డిసెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్):-**
మహానంది మండలం జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో యస్.సంజీవ కుమార్ బాధ్యతలు చేపట్టారు.సోమవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలు జడ్పీ కార్యాలయంలో పనిచేస్తూ ప్రమోషన్ పై డిప్యూటీ ఎంపీడీవో మహానంది మండలానికి వచ్చానన్నారు.ప్రజా ప్రతినిధుల,అధికారులు సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పలువురు అధికారులు ఈయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వివాదరహితుడు పబ్బతి వేణు పై
# ఆరోపణలు ఖండిస్తున్నాం.

**అభివృద్ధి చేసేవారిపై నిందలు వేస్తే...పట్టణ అభివృద్ధి కుంటుపడుతుంది.(-వ్యాపారులు భయపడే పరిస్థితి కి తీసుకురావద్దు.**

**దురుద్దేశం,కుట్ర కోణంతో అభాసుపాలు చేయొద్దు. -నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల అభివృద్ధికి పాటుపడుతూ,వివాదరహితుడిగా పేరున్న వ్యాపారి పబ్బతి వేణుపై వస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నట్టు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,బిజెపి పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణం లో అభివృద్ధికి పాటుపడుతున్న వ్యాపారి పబ్బతి వేణుపై వస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.పట్టణంలో కొన్నేళ్లుగా నిర్మాణ రంగంలో మంచి పేరు సంపాదించుకోవడంతో ఇల్లు,అపార్ట్మెంట్ లు నిర్మిస్తున్నారన్నారు.వివాదరహితుడిగా ఉంటూ సేవాగుణంతో ఎన్నో సేవలు చేస్తున్నా ప్రచారాలకు దూరంగా ఉండి నిరాడంబరంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు.నంద్యాలలో కొద్ది రోజులుగా ఓ ఆటల సమస్య పై పత్రికల్లో,సోషల్ మీడియాలో పబ్బతి వేణు పై దురుద్దేశం,కుట్ర కోణం తో ఆయనపై విమర్శలు చేయడం తగదన్నారు.ఆ స్థలం సమస్య పై భాదితులు నేరుగా వచ్చి ప్రచారమాధ్యమాల్లో కానీ,పోలీస్,రెవెన్యూ, పెద్దల వద్ద సమస్య పరిష్కరించుకోవచ్చు అన్నారు.రాష్ట్రంలో నిర్మాణ రంగం క్లిష్టపరిస్థితిలో ఉన్నా పట్టణ అభివృద్ధికి,నమ్ముకున్న కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకొని నిజాయితీగా వ్యాపారాలు చేస్తూ మచ్చలేని వ్యాపారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.నంద్యాల జిల్లా దిన,దినాభివృద్ధి చెందాలంటే వ్యాపారులు ముందుకు వచ్చి పని చేస్తేనే అభివృద్ధి చెందుతుందన్నారు.పబ్బతి వేణు రియల్ ఎస్టేట్ వ్యాపారం నుంచి కాంట్రాక్ట్ పనుల రంగంలోకి రావడంతో మున్సిపాలిటీలో పనులు దక్కించుకొని కొన్ని పనులు చేయడంతో కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.పట్టణం అభివృద్ధి చెందాలంటే వ్యాపారులు ,కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే విధంగా సహకారం అందించాలి కానీ,అభివృద్ధి చేసేవారిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.నంద్యాలలో కొన్నేళ్లుగా వ్యాపారాలు చేస్తున్న పబ్బతి వేణుపై ఇప్పటివరకు అవినీతి చేశారని భాదితులు ఎవరు ముందుకు రాలేదన్నారు.పట్టణంలో వందల మంది కార్మికులకు చేయూత అందిస్తున్న ఆయనపై తప్పుడు పత్రాలతో మోసం చేశారని చేస్తున్న విమర్శలు ఖండిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసేట్టి కృష్ణమూర్తి,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, బిజ్జం సుబ్బారెడ్డి,మురళీధర్ చౌదరి,విజికే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**హెచ్ఐవి బాలలకు నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం 25 వేల రూపాయల పరుపుల పంపిణీ.**

**పరివర్తన లైఫ్ సెంటర్ హెచ్ఐవి బాలల దుస్తుల కోసం డాక్టర్ విజయబాబు 25 వేల రూపాయల విరాళం**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్ హెచ్ఐవి బాలలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగం తరపున 25 వేల రూపాయల తో కొనుగోలు చేసిన 10 బెడ్స్ పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు అబ్రహం లింకన్ కు అందజేశారు.పరివర్తన లైఫ్ సెంటర్ లో ఉన్న బాలలకు 25 వేల రూపాయల నూతన రెడీమేడ్ దుస్తులను శ్రీకరి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ విజయబాబు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రావు, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, కోశాధికారి డాక్టర్ హరిత, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ తనూజ, అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మాధవి మాట్లాడుతూ పలు సంవత్సరాలుగా పరివర్తన లైఫ్ సెంటర్ బాలలకు సహకారం అందజేస్తూ వస్తున్నామని, వైద్యుల సంఘం తరఫున హెచ్ఐవి అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా, హెచ్ఐవి బాధితులకు అవసరమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. సెంటర్ నిర్వాహకులు అబ్రహం లింకన్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓపెన్ చెస్ టోర్నమెంట్
# విజేతలకు బహుమతి ప్రదానం

**ఐదు జిల్లాల ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలు వెంకట సాకేత్ రెడ్డి, వెంకట కార్తికేయ రెడ్డి, హర్షిత్.**

**ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ**

**క్రమశిక్షణతో నిరంతర సాధన క్రీడలలో విజయ రహస్యం: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో, వందేమాతర గీతం 150 సంవత్సరాల ఉత్సవాలు పురస్కరించుకుని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన ఐదు జిల్లాల బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు.ఐదు జిల్లాల నుండి మొత్తం 200 మంది చదరంగం క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలు వెంకట సాకేత్ రెడ్డి,వెంకట కార్తికేయ రెడ్డి,హర్షిత్ లకు నగదు బహుమతులు,జ్ఞాపికలు అందజేశారు. వీరితో పాటు మరో 12 మంది కి నగదు బహుమతులు ప్రదానం చేశారు. అంతేగాక వివిధ వయసు కేటగిరీలలో విజేతలుగా నిలిచిన 30 మందికి జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన వారు తిరిగి గెలుపు సాధించడం కోసం, గెలుపు సాధించని వారు భవిష్యత్తు పోటీలలో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన విజయాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి,సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, కోశాధికారి శ్రీనిష్,ఆర్బిటర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్, రవి నాయక్, రామ్ చరణ్ ,నిఖిల్, భరత్ , క్రీడాకారులు, తల్లిదండ్రులు, చదరంగం కోచ్ లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్

**నూతన గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిరుపేద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నామని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల మండలంలోని భీమవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారితో కలిసి ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారులందరికీ పింఛన్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు. 1వ తేదీ సెలవు రోజు వస్తే ముందురోజే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, వికలాంగులు, విధవుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు లబ్ధిదారులతో మాట్లాడుతూ వారికి పింఛన్లు సమయానికి అందుతున్నాయా? పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా?...అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్ మంజూరు కాలేదని బాధతో విన్నవించిన ఒక మానసిక వికలాంగుడి దరఖాస్తును స్వీకరించి, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు%ొ% అనేక కుటుంబాలకు ఇది జీవనాధారంగా మారిందన్నారు.

**భీమవరం అభివృద్ధికి నూతన బాటలు.**

పెన్షన్ పంపిణీ అనంతరం మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి భీమవరం గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, అలాగే 7 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సచివాలయం ప్రజలకు సేవలను మరింత చేరువ చేసే కేంద్రమని.... ఈ నూతన భవనం ద్వారా భీమవరం ప్రజలకు మెరుగైన పరిపాలన, వేగంగా సేవల అందుబాటు కలుగుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంపీపీ, మండల రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వెక్టరైజేషన్ ప్రక్రియను
# నాణ్యతతో పూర్తి చేయాలి

**గ్రామ సచివాలయ సర్వీసుల్లో పురోగతి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు సరైన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వామిత్వ, పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సర్వీసులపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో కలిసి ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఈఓఆర్డిలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ ఖాదర్ వలి, జిల్లా సర్వే అధికారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు దృష్టి సారించి జిల్లాను ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ అప్ గవర్నెన్స్ ఇంటింటి క్యాంపెయిన్ ఇంకా 3.55 లక్షలు పెండింగ్ ఉన్నాయని వాటిని శుక్రవారం నాటికి పూర్తి చేయాలన్నారు. కౌశలంకు సంబంధించి ఇంకా 2957 పెండింగ్ లో ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆళ్లగడ్డ, కొత్తపల్లి, మహానంది మండలాల్లో ఉన్నాయని వాటిని త్వరితగతిన బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా చనిపోయిన, వలసలు వెళ్లిన వివరాలు ఉండకుండా చూడాలన్నారు. వాహన్ డేటాకు సంబంధించి ఆధార్ లింకేజ్ పూర్తి చేయాలి, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ కు సంబంధించి మహిళా కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. మ్యాన్డేటరీ బయోమెట్రిక కు సంబంధించి వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లాగిన్ లో పెండింగ్ ఉన్నవి బయోమెట్రిక్ ద్వారా అప్డేట్ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. రీవెరిఫికేషన్ ద్వారా పెన్షన్ అందించే ఫోటోలు అప్లోడ్ చేయడం ద్వారా పబ్లిక్ పర్సెప్షన్ లో మంచి స్థానంలో ఉండే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ట్యాంకు క్లీనింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి 9(2) నోటీసులు అందజేయాలన్నారు. అందులో బనగానపల్లె, గడివేముల, కొలిమిగుండ్ల, నంద్యాల మండలాల్లో పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓలు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# హెచ్ఐవితో జీవిస్తున్నవారు అధైర్యపడవద్దు

**- సరైన చికిత్సతో ఆరోగ్య జీవనం సాధ్యం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ద అందరూ సమానమే – హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే – 2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు నిర్వహించే ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాన హక్కులు కలిగినవారే.... సరైన మందులు, సమయానికి చికిత్సతో దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు" అని తెలిపారు. బాధితుల పట్ల ఏ విధమైన వివక్ష, అపోహలు సమాజంలో ఉండకూడదని, హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తిస్తే



చికిత్స ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రక్తాన్ని స్వీకరించే ముందు తప్పనిసరిగా పరీక్షించుకోవడం, సురక్షిత జీవన విధానాలు పాటించడం ప్రతి కుటుంబం అనుసరించాల్సిన బాధ్యత అని కలెక్టర్ సూచించారు. తరువాత హెచ్.ఐ.వి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న కలెక్టర్, "సమయానికి పరీక్ష – సమయానికి చికిత్స – సురక్షిత జీవనశైలి ఎయిడ్స్ నివారణకు ప్రధాన ఆయుధాలు" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, డీసిహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888



## బీసీలకు 52% శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 వా తేదీ న బీసీ సదస్సు...

**మురళీధర్ రావు కమిషన్ సిఫారసుల మేరకు అమలు చేయాలి. -బహుజనసేన-ఆంధ్రప్రదేశ్**




**మదనపల్లి 01,డిసెంబర్ (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్రాష్ట్రంలో... ప్రస్తుతం జరుగు ఎన్నికలకు ముందు మరియు అన్ని రంగాలలో 52 శాతం మురళీధర్ రావు కమిషన్ సిఫారసుల మేరకు బీసీలకు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు బీసీ సదస్సుకు అన్ని వర్గాల బీసీ సమాజ నాయకత్వం.. బహుజన ఉద్యమకారులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.స్థలం : అక్షయ ఫంక్షన్ హాల్, మదనపల్లె తేదీ:06-12-2025, సమయం: ఉ"10గంటల నుండి, నిర్వహణ:బహుజన సేన- ఆంధ్ర ప్రదేశ్ వివరాలకు:63023489499550582703

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు ఎన్నికల కోడ్ వర్తించదా - ?

**-ఎలక్షన్ కమిషన్ స్పందించి సీఎం పర్యటనను నిలిపివెయ్యాలి**

**-మాజీ జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**




**రాయికల్ పట్టణం డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్రంలోని మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావలి వర్తించద అని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో వసంత మాట్లాడుతూ నవంబర్ 26 సాయంత్రం కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగ, రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతొ జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీ కోడ్ ఉల్లాంఘనా కిందకే వస్తుందన్నారు రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ సంస్థలపై కనీసం విశ్వాసం గౌరవం లేకపోవడం, వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి, ప్రభుత్వం తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాలనే ప్లాన్ వేశారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పనితీరును అపహాస్యం చేసేలా, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనే భావనతో కార్యక్రమం రూపొందించుకోవడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే పర్యటన నిలిపి వేసేలా కమిషన్ ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో, జగిత్యాల బీఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లాంఘించడం విచారకరం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ స్ నాయకులు శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపురంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**మహానంది, డిసెంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్)** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు.శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయం ఆవరణలో తిమ్మాపురం గ్రామ అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పంచామృతాభిషేకం,మెట్లపడి పూజ,హారతి పూజలు వైభవంగా నిర్వహించారు.ముందుగా అరటి బోదెలతో సర్వాంగ సుందరంగా మండపాన్ని తీర్చిదిద్దారు.అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమాలు వీక్షించారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం.

**రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న చంద్రబాబు**

**పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్న కూటమి ప్రభుత్వం.**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్.**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అన్ని వర్గాల ప్రజలను అధోగతి కి గురిచేసిన వైసిపికి, ఆ పార్టీ నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో వార్డు టిడిపి ఇన్చార్జి ఎబ్ నైజర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ హాజరయ్యారు.ప్రతి నెల 1 వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం నడిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నదని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1.08 లక్షల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్న రికార్డు ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అడ్డగోలు విమర్శలు చేస్తుండడం తగదని ఏవిఆర్ ప్రసాద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కరీం, శ్రీను,పూల మాబు, పెద్దోడు, తిరుపతన్న, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, వలి, సచివాలయ సిబ్బంది, అడ్మిన్ శ్వేత, ప్రదీప్,హారిక తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ఫలించింది..!

## మదనపల్లి జిల్లా నినాదాన్ని సజీవంగా వుంచి ప్రజా పోరాటాలతో మదనపల్లి జిల్లా సాధించినందుకు ప్రజా ఉద్యమకారులందరికీ ఆత్మీయ ధన్యవాదాలు...

**-బహుజన సేన - రాష్ట్రా వ్యవస్థపాక అధ్యక్షులు శ్రీ చందు**

**సంవత్సరాల పోరాటం**

**ఎంతోమంది స్థానికుల ఆరాటం**

**ఉద్యమకారుల బెదరని సంకల్పం**

**YCP ని ఓడించిన జిల్లా ఆశల నాదం**

**రాజకీయ అంశంగా మారిన జిల్లా నినాదం**

**హామి ఇచ్చిన అప్పటి ప్రతిపక్షం**

**మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**అన్నికలసి నిజమైన మదనపల్లి జిల్లా నినాదం**




**మదనపల్లి 30, నవంబర్ (రిపబ్లిక్ న్యూస్ )**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన లో భాగంగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి...

వైసిపి ప్రభుత్వం తన ఇష్టానుసారంగా చేసిన జిల్లాల పునర్విభజనను ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి... కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మదనపల్లి జిల్లా చేస్తామని హామీ ఇచ్చారని ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని... మదనపల్లి జిల్లా సాధన సమితి ఉద్యమకారులు నాడు తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లి, రౌండ్ టేబుల్ సమావేశాలలో భాగంగా..కూడా బహుజన సేన ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు మాట్లాడుతూ...




మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైనప్పటి నుంచి మదనపల్లికి ఒక్కసారి కూడా ఉప సంఘం అధికారికంగా రాలేదని... కనీసం తమ అభిప్రాయాలను తీసుకోలేదని..

వీరు ఆవేదన చెందారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారిక పత్రిక అయిన ఈనాడు పత్రికలో కూడా... కొత్త జిల్లాలపై కసరత్తు అన్న వచ్చిన ఆర్టికల్ లో... ఎక్కడ కూడా మదనపల్లి జిల్లా ప్రస్తావన లేదని... జిల్లా ప్రతిపాదన ఉంటుందో లేదన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయని వీరు తెలియజేశారు.

మార్కాపురం, అమరావతి,రంపచోడవరం కేంద్రంగా జిల్లాల ప్రతిపాదన జరుగుతున్నట్టుగా తెలుస్తుందే కానీ...

మదనపల్లి జిల్లాపై అడుగులు పడుతున్నట్లుగా కనిపించట్లేదని వీరు అనుమానం వ్యక్తం చేశారు.

గౌరవ ఎమ్మెల్యే మదనపల్లి షాజహాన్ భాషా గారు మూడు దఫాలుగా అసెంబ్లీలో మదనపల్లి జిల్లా కావాలని అడిగినా కూడా ప్రభుత్వ నుంచి ఎలాంటి స్పందన రాలేదని వీరు ఆవేదన చెందారు.నాడు గట్టిగా అనేక రకాలుగా ప్రజా పోరాటాల రూపంలో మదనపల్లి జిల్లా కోసం దాదాపుగా 636 రోజులు పోరాటం చేయవలసి వచ్చింది. పుంగనూరు అంబేద్కర్ భవన్ నందు నందు మదనపల్లి జిల్లా సాధన సమితి సభ్యులు అత్యవసర రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి మదనపల్లి జిల్లాలపై జరుగుతున్న పరిణామాలను కూలంకంగా చర్చించారు. ఇలాంటి అనుమానాలు వ్యక్తం అవుతే తిరిగి మదనపల్లి జిల్లా సాధన ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ పరిస్థితి ప్రభుత్వం తెచ్చుకోకూడదని వీరు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోమదనపల్లి జిల్లా సాధన ఉద్యమంలో క్రియాశీలకం గా ఉద్యమంలో పాల్గొని జిల్లా రావడానికి బహుజన సేన - రాష్ట్ర వ్యవస్థాపకులు గౌరవ శ్రీ చందు అన్నగారి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో అనేక పోరాటాల పాలితమే మదనపల్లి జిల్లా




# హత్య కేసులో ముద్దాయిల అరెస్టు




**నంద్యల క్రైం, డిసెంబరు 1, (రిపబ్లిక్ న్యూస్):** 19.11.2025 వ తేదీ సాయంత్రము 04 గం లకు ఫిర్యాది నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు వొచ్చి తన తండ్రి మేదరి పుల్లయ్య, 65 సం నంద్యాల్ టౌన్ లోని వీసీ కాలనీలో ఒంటరిగా నివాసం ఉంటున్నాడు అని 15.11.2025వ తేదీనుండి తన తండ్రి కి ఫోన్ చేస్తున్న అయిన ఫోన్ నెంబర్ లు పని చేయడం లేదు అని, అదే దినము తానే స్వయంగా నంద్యాల కు చేరుకొని తండ్రి గురించి విచారించగా తన తండ్రి జాడ తెలియలేదు అని తన తండ్రి ఇంటి లోని మరియు చింతకుంట గ్రామము, గోస్పాడు మండలము లో ఉన్న 02 ఏకరముల పొలంలో పెట్టిన సీసీ కెమెరాలు కు చెందిన డివిఆర్లు, తన తండ్రి మోటార్ సైకిల్ కూడా కనపడలేదు అని చేసిన ఫిర్యాదు పైన కేసును నమోదు చేయడం అయినది. కేసులో విచారణ లో భాగంగా, 29.11.2025వ తేదీ ఉదయం కనబడకుండా పోయిన మేదరి పుల్లయ్య యొక్క మృత దేహం తెల్లపురి నుండి బనగానపల్లి కు పోయే రహదారికి ఎడమ పక్కన ప్రవహిస్తున్న కుందూ నది లో తెలి, తలకు బలమైన గాయం కలిగిఉండి పుర్రె పై భాగం లో క్రాక్ ఉన్నది. సదరు శవమును మృతుని కుమారుడు తన తండ్రిగా గుర్తించడం అయినది. ఫిరాది కుమారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా మార్చడం అయినది.

**ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడి అయిన విషయములు**

మొదటి ముద్దాయి అయిన ధనుంజయ కు సుమారు 1 ½ సం క్రితము, మృతునితో పరిచయం అయి, అతనికి దేవ నగర్ లో ఉన్న ఇల్లును వేరే వారితో అమ్మించినాడు. మృతుడు తన భార్య తో విడాకులు తీసుకొని ఒంటరిగా నంద్యాల్ లో ఉంటున్నాడు. ఆ తర్వాత మృతుని ఆస్తులు గురించి, ఒంటరితనమును ను గమనించిన ధనుంజయ, మృతుడిని చంపుతే అతని ఆస్తులు స్వాధీనం చేసుకోవొచ్చు అని పన్నాగం పన్ని, ఆ విషయంలో ముద్దాయిలు 2 నుండి 4 వారికి డబ్బుల ఆశ చూపి తనతో కలుపుకొని, ఒక బోలెరో వాహనమును 13.11.2025 వ తేదీన అద్దెకు తీసుకొని 14.11.2025 వ తేదీ రాత్రి సుమారు 8 గం ల సమయంలో మృతుడిని ఆటో నగర్ కు పిలుచుకొని గడివేముల మండలము భోగేశ్వరమ్ గుడికు పోవు దారిలో వాహనమును ను ఆపి, మృతుడిని 25 లక్షలు డిమాండ్ చేయగా, మృతుడు లేవు అని చెప్పినందున, ముద్దాయి 1 ధనుంజయ మృతుడి మెడలో తాడు వేసి లాగి పట్టుకొనగా, రెండవ ముద్దాయి మృతుడి ఎడపైన బలంగా గుద్దినాడు, ధనుంజయ తాన చేతిలో కత్తిని పట్టుకొని, దానిని తిప్పి తల పైనా నుదుటి పై భాగములో బలంగా గుద్దగా తలకు బలమైన రక్త గాయము అయి, వారి దెబ్బలకు మృతుడు చనిపోయాడు.

ఆ తర్వాత వారు శవమును మద్దూరు గ్రామము దగ్గరలో ఉన్న కుందూ నది లో వేసి, అతనికి చెందిన, సెల్ ఫోన్, హెల్మెట్, కత్తి, తాడు నీళ్ళలో వేసి, మృతుని ఇంటికి పోయి అక్కడ డబ్బుల కోసం వెతకగా, దొరకనందున డివిఆర్ బాక్స్, కొన్ని పత్రాలు, ల్యాప్టాప్ తీసుకొని వెళ్ళి పోయి, ఆ డివిఆర్ ను పులిమద్ది వొద్ద ఉన్న కుందూ నదిలో వేశాడు. 14.11.2025 వ తేదీ ధనుంజయ, రాఘవ లు మృతుని పొలం వొద్దకు పోయి అక్కడ ఉన్న డివిఆర్ ను తీసుకొని అయ్యలూరి మెట్ట నుండి చాబోలు గ్రామానికి మద్యలో ఉన్న కుంటలో వేసారు. ఈ కేసును బట్టి ప్రజలకు తెలియచేయడం ఏమనగా కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలని, వ్యక్తిగత విషయాలు చెప్పవొద్దు అని, ఏదైనా అనుమానం వొస్తే పోలీస్ లకు సంప్రదించమని చెప్పడం అయినది.

## నన్నూరు: షార్ట్‌సర్క్యూట్‌తో టీడీపీ కార్యకర్తకు భారీ నష్టం



**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం నన్నూరులో టీడీపీ కార్యకర్త చాంద్ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం స్థానికుల సమాచారం మేరకు రేకుల షెడ్ లో కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రూ.1,40,000 నగదు, ఫ్రిజ్, కూలర్, వాషింగ్ మిషన్, కుట్టుమిషన్, దుస్తులు, బియ్యం బస్తాలు పూర్తిగా కాలిపోయాయి. ఘటన స్థలాన్ని తహసీల్దార్ విద్యాసాగర్ పరిశీలించి నష్టపరిహారం పంపిణీకి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బీసీ ఉపాధ్యక్షుడు తలారి విజయుడు, శంషుద్దీన్, హుస్సేన్ సర్కార్, కటిక హాసన్ తదితరులు ఉన్నారు.



## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1 ( రిపబ్లిక్ న్యూస్ )**
రామాయంపేట,నర్సింగి, నిజాంపేట్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు

### -యాలాల ఎస్సై విఠల్ రెడ్డి




**యాలాల.. డిసెంబర్ 1.(రిపబ్లిక్ న్యూస్).** స్థానిక సంస్థ ల ఎన్నికలు మరియు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు కూడా సోషల్ మీడియా వాట్సప్, పేస్బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియా వేదిక ల్లో ఎవరు కూడా రెచ్చగొట్టే ద్వేషపూరిత, వర్గవైషమ్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు పెడితే పెట్టిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపాడు.అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకోబడతాయని ఎస్సై తెలిపాడు. ఎన్నికల సమయం లో శాంతి భద్రతల కోసం ప్రజలందరూ సహకరించాలని శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని కావున అందరూ సహకరించాలని ఎస్సై విఠల్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలో మెదక్ జిల్లాకు చెందిన విద్యార్థినిలు రాష్ట్ర ఛాంపియన్ నిలవడం గర్వకారణం

### -మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1( రిపబ్లిక్ న్యూస్)**



గత నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య, తెలంగాణ ఆధ్వర్యంలో వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్లో మన మెదక్ జిల్లా జట్టు రాష్ట్ర ఛాంపియన్గా నిలిచినందుకు సోమవారం రోజు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ యం.నగేష్ గారు క్రీడాకారిణిలకు తన చేతుల మీదుగా ఛాంపియన్ ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ లోని అవుట్డోర్ స్టేడియం చుట్టూ ఉన్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్ ఈ అవకాశాన్ని వాడుకొని క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. బాలికల ఫుట్బాల్ క్రీడలో మెదక్ జిల్లా బాలికలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజుతో పాటు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ అభినందించారు. ఇలాగే టీమ్ వర్క్ తో కష్టపడితే జిల్లాలోని అన్ని క్రీడా పోటీలలో అత్యధిక మంది బాలబాలికలు జాతీయస్థాయిలో అవలీలగా రాణిస్తారని అన్నారు.

## మల్లాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ విభాగం కొత్త ADEగా అమరేందర్ బాధ్యతల స్వీకారం

**మల్లాపూర్ డిసెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**



TGNPDCL సంస్థ ఇటీవల ప్రకటించిన ప్రమోషన్లలో భాగంగా, మెట్పల్లి టౌన్%-%1లో అసిస్టెంట్ ఇంజినీర్ గా సేవలందిస్తున్న అమరేందర్ డిసెంబర్ 1వ తేదీ నుంచి మల్లాపూర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ గా అధికార బాధ్యతలు స్వీకరించారు.కొత్త పదవిలో చేరిన సందర్భంగా మల్లాపూర్ సబ్ డివిజన్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విభాగానికి చెందిన అధికారులు అమరేందర్ గారిని అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అమరేందర్ మాట్లాడుతూ, మల్లాపూర్ సబ్ డివిజన్ లో విద్యుత్ సేవలను మరింత బలోపేతం చేయడం, వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, నాణ్యత ప్రమాణాలతో పనిచేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సబ్ డివిజన్ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రజాభిమానాన్ని, సహచర సిబ్బంది సహకారాన్ని కొనసాగించాలని కోరుకుంటూ, కార్యాలయ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయమని పేర్కొన్నారు.

## కొండగట్టు వద్ద జరిగిన అగ్ని ప్రమాద గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరి వినతిపత్రం

**రాయికల్ పట్టణం,డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో మొన్న రాత్రి జరిగిన 31దుకాణలు అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ప్రమాద వివరాలు వారికి తెలిపి వినతి పత్రాన్ని అందజేసిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు అన్ని వివరాలు వివరించారు

## తెలంగాణ లో భవిషత్ తరాల కోసమే

# నూతన విద్యుత్ ప్రాజెక్టులు..

### -మాజీమంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి -ఆర్థికాభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధార పడింది

### -చీరల పంపిణీ పై ఎన్నికల సంఘం నిర్ణయం పునః సమీక్షించాలి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
చీరల పంపిణీ కొనసాగుతున్న కార్యక్రమం..చీరల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాలి
ప్రజా పాలన ఉత్సవాలు అడ్డుకునే ప్రయత్నం ప్రతిపక్షాలు మానుకోవాలిప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలిడబుల్ బెడ్రూం లబ్ధిదారులు ఇళ్లలో చేరాలి..విలేకరుల సమావేశంలో..మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డిజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారురాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధారపడి ఉంది తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఉచిత విద్యుత్ అమలుతో వ్యవసాయం విద్యుత్ అధిక వినియోగం అవసరం అని రాష్ట్ర విభజన లో రాష్ట్రం పై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించిందిరాబోయే ఇరవై ఏళ్ల లో అవసరమయ్యే విద్యుత్ వినియోగం పరిగణలోకి తీసుకొనిప్రణాళికలు సిద్ధం చేసుకోవాలిసోలార్, నీటి వనరులు ద్వారా చేపట్టే విద్యుత్ ఉత్తతికి తక్కువ వ్యయం అవుతుంది.థర్మల్ విద్యుత్ అధిక వ్యయం తో కూడుకున్నప్పటికీ ..గ్యారంటీ విద్యుత్మెగా పవర్ పవర్ ప్రాజెక్ట్సరామగుండం, పాల్వంచ, మక్తాల్,ఏర్పాటు చేస్తున్నారుబొగ్గు లభ్యత




ఉన్న స్థానంలో విద్యుత్ ఉత్పాదన ఏర్పాటు చేయాలిరామగుండంలో జెన్ కో ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలనీ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేశారు2014 లో యాదాద్రి పవర్ జనరేషన్ ప్రతిపాదన చేశారురామగుండం లో విద్యుత్ ఉత్పతి వ్యయం తక్కువగా ఉంటది.యాదాద్రి కన్నా రామగుండంలో విద్యుత్ నిర్మాణ వ్యయం తగ్గుతుందిప్రస్తుత విద్యుత్ యూనిట్ ధర భవిషత్ ధరతొ పోల్చడం ఏమిటివిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాలను ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారుప్రతి అంశాన్ని విమర్శించడ సరికాదు..నిర్మాణాత్మకంగా ఆలోచించాలిభవిషత్ తరాల కోసం వినియోగం కోసం రామగుండంలో 2400 మెగా వాట్ ల ఏర్పాటు చేస్తున్నాంముసి వేసిన బీ థర్మల్ ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ ఏర్పాటు రామగుండం ప్రాంత ప్రజల ఆకాంక్షరాష్ట్ర ప్రభుత్వం భవిషత్ తరాల అవసరాల కోసం ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తుంటే ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన ఉత్సవాలను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు.నిత్యావసరాల వస్తువుల పంపిణీ మాదిరి చీరల పంపిణీ కొనసాగుతున్న ప్రక్రియ..చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిలిపి వేయడం సరికాదుఎన్నికల సంఘం పునః సమీక్షించి, చీరల పంపిణీ పై ఆంక్షలు తొలగించాలి. చీరల పంపిణీ యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి కోరారుడిసెంబర్ 25 గడువు లోగా లబ్ధిదారులు ఇళ్ళలోకి చేరాలనీ లేఖా రాసిన.డబుల్ బెడ్రూం లో అన్ని సౌకర్యాలు కల్పించిన.విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించినం.గత ఎన్నికల కన్న రెండు మసాలా ముందుమౌలిక వసతులు కల్పించకుండానేఎన్నికల్లో లబ్ది పొందేలాఇల్లు పంపినీ చేశారుపట్టణంలో అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలు తొలగించాలి అని మాజీ మంత్రి జీవన్ అన్నారు.

## రాయికల్ మండల గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్...

### -నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**రాయికల్ పట్టణం, డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు, సారంగాపూర్ మండలం లచక్కపేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి



నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.



ఎస్పి గారి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ లు సుదీర్ రావు ,గీత పోలీస్ సిబ్బంది రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి%శీ%గి చిరంజీవి అధికారులు తదితరులున్నారు.

## జగిత్యాల పట్టణ 11 వ వార్డులో 11 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణ 11వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి,మందులు,ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకునీ,ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు,ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,సమస్య



పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో %ణవ% ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,డిష్ జగన్ పంబల రాము,పద్మావతి పవన్,నాయకులు



దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,పోతునుక మహేష్, ఉప్పరీ రెడ్డి,నక్క గంగాధర్ శ్రీనివాస్,రాజేష్,శ్యామ్, క్రాంతి,సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

# వృక్షశాస్త్ర అధ్యాపకురాలికి డాక్టరేట్..

### -కాకతీయ విశ్వవిద్యాలయం నుండీ డి సుజాతకి వృక్షశాస్త్రంలో డాక్టరేట్

**రాయికల్ పట్టణం,డిసెంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపతి వృక్ష శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యురాలుగా పనిచేస్తున్న డి సుజాత కు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి వృక్ష శాస్త్ర%శీ%లో టిష్యూ కల్చర్ ఫైటో కెమికల్ అనాలసిస్ అండ్ ఫార్మకాలజికల్ స్టడీస్ ఇన్ రూబియా కార్డిఫోలియా అనే శీర్షిక పైన రూబియా కార్డిఫోలియా అనే మొక్క పైన పీహెచ్డీ పూర్తి చేశారు ప్రొఫెసర్ టి క్రిస్టోఫర్ రూబెన్ పర్యవేక్షణలో గత 8 సంవత్సరాలుగా పరిశోధన కొనసాగించి అనగా 26నవంబర్ బుధవారం రోజు న పీహెచ్డీ పూర్తి చేశారు
కాకతీయ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ లలిత కుమారి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ కరుణాకర్ రావు ఎక్స్టర్నల్ పరిశీలకులుగా ప్రొఫెసర్ మద్దెల అరుణ వృక్ష శాస్త్ర విభాగం తెలంగాణ



విశ్వవిద్యాలయం నిజామాబాద్ సైన్స్ డీన్ ఆధ్వర్యంలో పీహెచ్డీ వైవా పూర్తి చేశారు
వీరి అవార్డును కాకతీయ విశ్వవిద్యాలయ సైన్స్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు ప్రకటించారు
ప్రొఫెసర్ నాన్న రామస్వామి ప్రొఫెసర్ సదానందం ప్రొఫెసర్ వి కృష్ణారెడ్డి హాజరయ్యారు వీరి పిహెచ్డి పూర్తి చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య వైస్ ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ డాక్టర్ వాసవి డాక్టర్ సంగీత రాణి డాక్టర్ నీరజ మల్లికార్జున్, డాక్టర్ వాసాల వరప్రసాద్, రామచంద్రం, సంకీసత్యం, గొల్లపల్లి తిరుపతి, సునీత, జ్యోత్స్న, సంగీత, సాయి, నరేష్ మల్లేశం, గీత మొదలైన కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య ఇతర అధ్యాపకులందరికీ, వృక్షశాస్త్ర విభాగంలోని క్రిస్టోఫర్ సార్ ల్యాబ్ లో సహాయం చేసిన డాక్టర్ గండు రాజేందర్, డాక్టర్ పడాల తిరుపతి మరియు ఇతర ల్యాబ్ మేట్స్ కి, పీహెచ్డీ పూర్తి చేయడంలో సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష

**దీక్ష చేపట్టిన అర్బన్ ఇంచార్జ్ కొడవండ్ల నరేష్**

**మద్దతు తెలిపిన వైయస్సార్ విద్యార్థి విభాగం**

**జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** జై భీమ్ రామ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఫాదర్ విగ్రహం వద్ద అర్బన్ ఇంచార్జ్ కొడవండ్ల నరేష్ రెండవ రోజు దీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. అందులో భాగంగా వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ జై భీమ్ రామ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దీక్ష చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. అర్బన్ ఇంచార్జి కొడవండ్ల నరేష్ చేస్తున్న దీక్షకు వైయస్సార్ విద్యార్థి విభాగం సంపూర్ణ పద్ధతి తెలుపుతుందన్నారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నారా లోకేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యాశాఖను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ వ్యవహారాలను సక్రమంగా నిర్వర్తించకపోవడం ఆశాస్పదమన్నారు. ఆధ్యాత్మికంగా గోదావరి పుష్కరాలకు 500 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నప్పటికీ, విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు కోసం,పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలను నిర్మించడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అగ్రవర్ణాల వైపే మొగ్గు చూపుతూ పేద , మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కుట్ర పన్నారన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు,భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర నారాయణప్ప, పట్టణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి ఫక్రుద్దీన్, పట్టణ పేదల సంఘం టౌన్ కమిటీ నెంబర్ కటారు రాజు, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యుడు మున్నా,అఖిల అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి రాయుడు, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, న్యూ అంబేద్కర్ నగర్ శోభ, లక్ష్మి, అంజి

విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ భూమిపూజ



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో గుత్తి రోడ్ లో ఈ నెల 12 న విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర మీడియా అధికారి ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12 న మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహాన్ని గుత్తి రోడ్ లో విగ్రహ ఆవిష్కరణ చేపట్టనున్నారు. అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశానికి అనేక సేవలు చేశారని , యుద్ధ రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని వారు తెలియజేశారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేశారని వారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య ,అల్లాడి రామచంద్రయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,దేవిరెడ్డి లక్ష్మీదేవి,లలిత్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు చిరంజీవి, లక్ష్మణ్, రాజేష్, పవన్ దర్శన్, తరుణ్, చంద్రమోహన్, ఉపా అధ్యక్షులు నాగరాజు, మారుతి గోవింద్ ప్రసాద్, మల్లిక, చైతన్య, అయ్యన్న, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లులో వి. సుధీర్‌కి మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారి బాధ్యతలు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నాడు,కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు అంచుల జీఎస్డబ్ల్యూఎస్ వ్యవస్థలో భాగంగా ఓర్వకల్లు మండలానికి జీఎస్డబ్ల్యూఎస్ అధికారిగా వి. సుధీర్‌ను నియమించారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేసిన ఆయనకు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెూదాతో పదోన్నతి లభించింది. సోమవారం కొత్త బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీఓ యం. నాగ అనసూయ తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేస్తానని వి,సుధీర్ తెలిపారు.

## ఓర్వకల్లు జూనియర్ కళాశాల హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవ మానవహారం ర్యాలీ




**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)** సోమవారం,ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఓర్వకల్లు గవర్నమెంట్ జూనియర్ కళాశాల%-%హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మానవహారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సహకారంతో జరిగిన ఈ ర్యాలీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారులు డాక్టర్ దాదా, డాక్టర్ నికిత ప్రారంభించారు. విద్యార్థులు కాలేజీ నుండి సిఎచ్‌సి వరకు ర్యాలీగా సాగి, హెచ్ఐవి%-%ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. %×జుజ% కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ దాదా హెచ్ఐవి గురించి అవగాహన కల్పిస్తూ నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న చికిత్స, బాధితులపై వివక్ష చూపకూడదని సూచించారు. ప్రిన్సిపాల్ ఎస్.వి.ఎస్ గురువయ్య, స్టాఫ్ మరియు హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)**ఓర్వకల్ మండలం పూడిచెర్ల గ్రామం, సోమవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలు సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి పెన్షన్ లు పంచడంజరిగింది, ప్రతినెల ఒకటో తారీఖున పంచడం చాలా సంతోషంగా ఉందని పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు



# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష

**దీక్ష చేపట్టిన అర్బన్ ఇంచార్జ్ కొడవండ్ల నరేష్**

**మద్దతు తెలిపిన వైయస్సార్ విద్యార్థి విభాగం**

**జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ రెడ్డి**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** జై భీమ్ రామ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఫాదర్ విగ్రహం వద్ద అర్బన్ ఇంచార్జ్ కొడవండ్ల నరేష్ రెండవ రోజు దీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. అందులో భాగంగా వైయస్సార్ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా

జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ రెడ్డి మాట్లాడుతూ జై భీమ్ రామ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దీక్ష చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. అర్బన్ ఇంచార్జి కొడవండ్ల నరేష్ చేస్తున్న దీక్షకు వైయస్సార్ విద్యార్థి విభాగం సంపూర్ణ పద్ధతి తెలుపుతుందన్నారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నారా లోకేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యాశాఖను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ వ్యవహారాలను సక్రమంగా నిర్వర్తించకపోవడం ఆశాస్పదమన్నారు. ఆధ్యాత్మికంగా గోదావరి పుష్కరాలకు 500 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నప్పటికీ, విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు కోసం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలను నిర్మించడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నప్పటికీ, నిధులు లేవనడం సిగ్గుచేటు అన్నారు. అగ్రవర్ణాల వైపే మొగ్గు చూపుతూ పేద , మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కుట్ర పన్నారన్నారు. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అరటి రైతులను ఆదుకోవాలి

**మండి ఏజెంట్లు,ప్రైవేట్ వ్యాపారస్తుల పై చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వం అరిటిని కిలో రూ. 20 కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా నుండి అరిటిని ఎగుమతులు చేసి రైతులను ఆదుకోవాలి**

**డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ డిమాండ్**



**అనంతపురం (గుంతకల్), డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** గుంతకల్ రూరల్ కసాపురం గ్రామ పొలంలో చెన్నప్ప కొట్టాల ప్రాంతంలో అరిటిని సాగు చేస్తున్న రైతులను సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు కలిసి భూములను సందర్శించి పంటను పరిశీలించి వారితో మాట్లాడారు. నరేంద్ర బీటెక్, పవన్ కుమార్ ఎంబీఏ ఉన్నత చదువులు చదివిన అన్నదమ్ములు ఇద్దరు తమకున్న ఐదున్నర ఎకరా భూమిలో రెండున్నర ఎకరాల భూమిలో అరటిని సాగు చేస్తున్నామని జి 9, 3500 మొక్కలను హిందూపూర్ నుండి ఒక్కొక్క మొక్క రూ. 20 రూపాయల 50 పైసలు చొప్పున కొనుగోలు చేశామని ఎరువులు, క్రిమిసంహారక మందులు , డ్రిప్పు పరికరాలు అన్ని కలిపి ఇప్పటివరకు దాదాపుగా రూ. 4 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేశామని తెలిపారు. పంట చేతికి వచ్చే సమయానికి మార్కెట్లో ధరలు పడిపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నదని తెలుపుతున్నారు.

**రైతులు లక్షలాది రూపాయలు అప్పులుపాలు**

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 15 వేల హెక్టార్లలో రైతులు అరటిపంటను సాగు చేశారు. మార్కెట్లలో మండి ఏజెంట్లు, ప్రైవేటు వ్యాపారస్తులు కుమ్మక్కై అరటికి మార్కెట్లో ధరలను దెబ్బతీయడంతో రైతులు వందల కోట్ల రూపాయలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. దీనితో కొంతమంది రైతులు అరటి పంటను తొలగిస్తూ రోడ్లమీద అరటి పండ్లను పారే వేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో రైతులు పంటకు పెట్టిన పెట్టుబడి డబ్బులు తిరిగి రాకపోవడంతో రైతులు లక్షలాది రూపాయలు అప్పులుపాలు కావడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉన్న అరటి రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతున్న ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు రైతులను ఆదుకోవడంలో , చర్యలు తీసుకోవడంలో గాని తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా అరటిపంట టన్నుకు రూ. 20 వేలు చొప్పున కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్ లను దెబ్బతీస్తున్న మండి ఏజెంట్లు, ప్రైవేట్ వ్యాపారస్తుల మీద చర్యలు తీసుకోవాలని, అరటిపంట పెట్టి దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి , రామాంజనేయులు ఐ ఎఫ్ టి యు, కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, షేక్షావలి, భాష, చంద్ర, వసికేరి తదితరులు పాల్గొన్నారు.


# ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో వసూళ్లు

**ఎపికి చెందిన శ్రీను తదితరుల ముఠా అరెస్ట్**

**వరంగల్, డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి సుమారు రూ.9.96 లక్షలు వివిధ మార్గాల్లో దోచుకున్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే 2002లో ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలు మొదలుపెట్టిన శ్రీనివాస్.. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతంలో జరిగిన పలు చోరీ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యుల్ని టార్గెట్‌గా చేసుకొని వారిని బెదిరించి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడ్డాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పోలీసులు అతడిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయినా తన వ్యవహార శైలిని మార్చుకోని శ్రీనివాస్.. జైలు నుంచి విడుదలయ్యాక కర్ణాటకలోని బెంగుళూరు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టయి మరోసారి జైలుకెళ్లాడు. మళ్లీ విడుదలై సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో నకిలీ ఏసీబీ డీఎస్పీగా అవతారమెత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరించి సుమారు రూ.50 లక్షలకు పైగా దోపిడీ చేశాడు.

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ?

**డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పుకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్‌ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు.




వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమీని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

# పెంచలయ్య హత్యతో కామాక్షి వ్యవహారం బట్టబయలు

### ఇన్నేళ్లుగా గంజాయి వ్యాపారంతో చెలామణి -కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

నెల్లూరు, **డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రజాకళాకారులు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య హత్యకు ప్రధాన సూత్రధారి అరవ కామాక్షి నెల్లూరు నగరంలో గంజాయి సామ్రాజ్యానికి డాన్‌గా వ్యవహరిస్తోంది. నేర సామాజ్యం విస్తరణకు ప్రధాన రాజకీయ పార్టీలను ఆమె వేదిక చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో మరింత రెచ్చిపోయింది. నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో ఆమెపై కేసులు ఉన్నాయి. ఆమె భర్త, తమ్ముడు, బంధువులు అంతా ఇదే వ్యాపారం చేస్తున్నారు. పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా రాజకీయ పార్టీల అండతో కామాక్షి తన కార్యకలాపాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఆర్‌డిటి కాలనీలో ఆమె తల్లి, తమ్ముడు, బంధువులు ఉన్నారు. ఇక్కడా గంజాయి సంస్కృతిని పెంచడంతో పెంచలయ్య ఎదుర్కొన్నారు. అక్కడి యూత్‌ను సంఘంగా ఏర్పాటు చేశారు. తమ వ్యాపారానికి అడ్డు వస్తున్నాడనే కక్షతోనే ఆయనను అంత్యంత కిరాతంగా కామాక్షి హత్య చేయిచింది. నెల్లూరు నగరంలో సమాధు తోట (బొడిగాడితోట) ప్రాంతంలో ఉంటున్న ఆమె ఆ ప్రాంతంలోని, ఇతర ప్రాంతాల్లోని కొందరి పేద యువకులను ఆశ చూపించి వారితో గంజాయి విక్రయం, దొంగతనాలు చేయిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా



డివైఎస్‌ఐ నెల్లూరు నగరంలో ఆందోళన నిర్వహించింది. కేరళ ఎంపి కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆ తర్వాత పోలీసులతో కలిసి పెంచలయ్య ఆ ప్రాంతంలో సంఘం ఏర్పాటు చేసి, గంజాయిని విక్రయించనీయకుండా చేశారు. కామాక్షిని కాలనీకి రాకుండా అడ్డుకున్నారు.
పెంచలయ్య హత్యతో కామాక్షి నేర సామాజ్యం తెరమీదకు వచ్చింది. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాప్తంగా గంజాయి సామ్రాజ్యాన్ని విస్తరించినట్టు, చెన్నెయ్, బెంగళూరు ప్రాంతాలకు ఇక్కడి నుంచి గంజాయి సరఫరా చేస్తున్నట్టు, ఇందులో కామాక్షి కీలకంగా వ్యవహరిస్తునట్టు పోలీసులు గుర్తించారు. కేవలం యువకులే కాకుండా కాలేజీ, స్కూల్ పిల్లలను గంజాయికి బానిసలుగా మార్చినట్లు పోలీసులలో విచారణలో తేలింది. కామాక్షి రాజకీయ పలుకుబడి పెంచుకొని తన నేర సామాజ్యాన్ని విస్తరించింది. 2024 ఎన్నికలు, అంతకు ముందు వైసిపికి సన్నిహితంగా మెలిగింది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించింది. వైసిపి కారణంగానే పోలీసులు ఆమె జోలికి వెళ్లలేదనే ప్రచారం ఉంది. పెంచలయ్య హత్య సూత్రధారి కామాక్షేనని తేలయడంతో పోలీసులు ఆమె మూలలను వెతికి బయటకు తీస్తున్నారు. సత్యనారాయణపురం, పెన్నా ప్రాంతంలో ఇటీవల రూ.80 లక్షలతో నూతన గృహ నిర్మించినట్లు గుర్తించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చందాలు ఇచ్చిందనే ప్రచారం ఉంది. పెంచలయ్య హత్య తర్వాత గంజాయి విషయంలో వైసిపి, టిడిపి ఇరకాటంలో పడ్డాయి. కామాక్షి వైసిపికి చెందిన వారని టిడిపి నేత, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధారాలతో బయటపెట్టారు. టిడిపికి చెందిన వ్యక్తిగా వైసిపి నేతలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి ఆరోపించారు. పెంచలయ్య హత్య నేపథ్యంలో మాదక ద్రవ్యాలపై ప్రజా ఉద్యమం రానుంది. కామాక్షితోపాటు ఈ కేసుతో ప్రమేయం ఉన్న అందరినీ శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన టర్కీ మానవరహిత 'కిజెలెల్మా' యుద్ధ విమానం..

**గగనతలంలోని లక్ష్యాన్ని క్షిపణితో విజయవంతంగా ఛేదించిన వైనం**

**ప్రపంచంలో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి యూసీఏవీగా గుర్తింపు**

**ఇది వైమానిక చరిత్రలో ఒక నూతన శకమని సంస్థ ప్రతినిధుల వెల్లడి**

**డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ వైమానిక రంగంలో టర్కీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది.నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ



ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్-15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన 'గోక్‌డోగన్' క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన 'మురాద్ ఏసా' రాడార్ కీలక పాత్ర పోషించింది.ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన 'బేకర్' హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ "వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి తలుపులు తెరిచాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధ విమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించింది" అని వివరించారు.'బేకర్' సంస్థ తన ప్రతిష్ఠాత్మక 'మియస్' ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యే సామర్థ్యం దీని ప్రత్యేకతలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మా-బి, కిజెలెల్మా-సి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# శ్రీరంగనాథుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ



తిరుమల **డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

### ముగ్గురుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు

ఇంఫాల్, **డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ్÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్‌ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

-----------

# శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

### ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు




కొలంబో **డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

---------

# కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

### రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

తిరువనంతపురం **డిసెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా




పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు.2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

---------